Reg. No. 1118. నిడివత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Friday, 6-8-43 No. 107

ఎమెరీగారి ధోరణి వెనకటిమాదిరే!

కాంగ్రెసు నాయకులను గూర్చి కామన్సులో ప్రశ్నలు

జెస్టుమినిస్టరు, ఆగస్టు 5:—

నేడు కామన్సుసభలో కార్మికపక్ష సభ్యులను సోరెన్సనుగారు ఇండియాలోని ఆంగ్లేయ పాదిరీలు గావించిన ప్రకటనగూర్చి అడిగిన ప్రశ్నకు బదులుగా ఇండియా కార్యదర్శియగు ఎమెరీగారిట్లు చెప్పిరి:—

ఇండియాలోని ఆంగ్లేయ పాదిరీలు 25 మంది ఇటీవల వైస్రాయికి పంపిన విజ్ఞాపనను గమనించితిని. రాజకీయ ఖైదీలను విడదల చేయవలసినదిగా వారు కోరిరి. ఇటీవల భారతశాసనసభలో తను కడపటి యుపన్యాసమును చెప్పుచు మున్ముందు నిర్ణయింపబడవలసియున్న నూతన రాజ్యాంగ విధాన సమస్యలను పరిష్కరించు నిమిత్తమై భారత దేశ నాయకులు ఏకీభవించి కృషి చేయవలెనని వైస్రాయి ప్రబోధించిరి. బ్రిటిషు వారిలు సూచించిన నూతన రాజ్యాంగ సమస్యలనే పరిష్కరించుటకు పూనుకొనవలెనని వైస్రాయి కూడా దేశ నాయకులను కోరెను.

సక్రమ రాజకీయాభ్యుదయ పద్ధతులని అనుసరింపగోరు రాజకీయ నిర్బంధితులను విడుదల చేయవలెనని ఆ పాదిరీలు కోరియుండిరి. కాని, యీ విషయంలో ఒక మాట జ్ఞాపకము చేయదలచుకొన్నాను నిర్బంధితులైన యా రాజకీయ నాయకులు సక్రమ వ్యవహార మార్గములనుగాక తద్భిన్నమైన వ్యవహార మార్గములను అనుసరించుటకు తీర్మానించుకొని యుండిరి. ఆ నిర్ణయమును వారు వదలుకొనే ధోరణిని కనబరచుటలేదు. అందువల్లనే గాంధీయున్నూ తదితర కాంగ్రెసు నాయకులున్నూ ఇంకను నిర్బంధితులై యున్నారు.

సోరెన్సనుగారు? ఆ బ్రిటిషు పాదిరీలు నివేదించిన విజ్ఞప్తికి జవాబు ఇవ్వబడినదా?

ఎమెరీగారు: వారికి వైస్రాయి ప్రత్యుత్తర మెం సంగెనో లేదో నాకు బాగా తెలియదు.

జిన్నా, రాజగోపాలాచారిగార్లను గాంధీజీతో మాట్లాడనిస్తారా?

హోర్నీగారు: (స్వతంత్రపక్షం)— వైస్రాయి చెప్పిన యుపన్యాసమును బట్టి చూడగా, జిన్నాను రాజగోపాలాచారిని గాంధీజీతో కలిసి మాట్లాడనిచ్చెదరనే సూచనలున్నవా?

ఎమెరీగారు: గాంధీతోను, ఇతర కాంగ్రెసు నాయకులతోను మాట్లాడుటకు ఇతరులకు అవకాశమివ్వడం ఇండియా గవర్నమెంటువారి విధానం లేదు. ఇతర నాయకులతో సమావేశావకాశము లొసంగబడును

షిన్వెలు గారు: (కార్మికపక్షం)— భారతీయ నాయకులుకలిసి సంప్రతించవలెనని ఎమెరీగారు అన్నారు. వారు జెయిలులో ఉంటే ఎట్లా సమావేశమై సంప్రతించగలరు, వారు సమావేశం అగుటకొరకై వారిని విడదలచేసెదరా?

ఎమెరీగారు:— నాసమాధానం ఇదివరకే స్పష్టంగా చెప్పియున్నాను. సక్రమరాజకీయపద్ధతుల ననుసరింపగోరేవారికి సమావేశావకాశము పూర్తిగా యివ్వబడును.

సోరెన్సను:— జెయిళ్లలో ఉన్న కాంగ్రెసునాయకులతో రాజగోపాలాచారి ప్రభృతులు మాట్లాడితే కలిగే హాని ఏమిటి?

ఎమెరీ:— సక్రమ రాజకీయవ్యవహారపద్ధతులను విసర్జించినటువంటివారికి సాయపడ ప్రోత్సాహం యివ్వడంవల్ల కొంత కీడు కలుగునని యే ఇండియా గవర్నమెంటువారు భావించుచున్నారు.

రాజకీయ నిర్బంధితుల సంఖ్యా వివరములు

రాజకీయ నిర్బంధితులగూర్చి సోరెన్సనుగారడిగిన ప్రశ్నకు ఎమెరీగారు జవాబు చెప్పుచు యీ క్రిందిలెక్క వివరములను తెలియజేసిరి:—

మే 1 తేదీనాటికి, కాంగ్రెసు అల్లరుల సందర్భమున ఇండియాలో మొత్తం 28286 మంది ఖైదు శిక్ష ననుభవించుచుండిరి. న్యాయవిచారణ లేకుండా నిర్బంధములో ఉంచబడినవారు (స్వల్పకాలంగాని, కాలనిర్ణయం లేకుండాగాని) మొత్తము 12,704 మంది కలరు. పశ్చిమోత్తర రాష్ట్రాలలోని లెక్క వివరములయి పైమొత్తములలో చేరలేదు. కారణము ఏమంటే అచటి వివరములు పకాలంలో మాకు చేరలేదు.

పశ్చిమోత్తర రాష్ట్రములు విషయములో ఫిబ్రవరి 1 తేదీనాటి లెక్కలు నావద్దకలవు. అప్పటికి 232 మంది ఖైదు శిక్ష ననుభవించుచుండిరి. 413 మంది తాత్కాలిక నిర్బంధములో నుండిరి. వీరు కాంగ్రెసు ఉద్యమమునకు సంబంధించినవారే.

నేర విచారణ జరుగకలసి యున్నవారి సంఖ్యా వివరములు కలవు. 1939 నుండి లో ఇండియాలో ఉన్న ఖైదీల మొత్తం సంఖ్య నాకు తెలియదు. కాని సగటున లెక్కచూస్తే ఏ రోజున అయినా 130 వేలమంది ఖైదీల లెక్క తేలుతారు.

వైస్రాయితోబాటు ఎమెరీకూడా వెళ్లాలి

వైస్రాయి ఉపన్యాసంపై బ్రిటిషుపత్రికల వ్యాఖ్యలు

లండను, ఆగస్టు 5:—

డెయిలీ హెరాల్డు పత్రిక

ఏడుసంవత్సరములు ఇండియాలో వైస్రాయిగా పనిచేసి ఇంత స్వల్పప్రతిష్ఠ సంపాదించిన వైస్రాయి యీ మధ్యకాలంలో ఎవరూ కన్పించుటలేదు వైకపుంటు వావెలు వీరి తర్వాత యీ పదవికి వస్తారు. కాని, రాబోయే వైస్రాయికి వీరిచ్చిపోవునది ప్రజావిద్వేషం మాత్రమే రాబోయే వైస్రాయిగారు ఇతడు చేసిన హానికి కొంతవరకు పరిహారం కలుగజేసి సవరించవచ్చును.

కాని, దేశంలో రాజకీయ ప్రతిష్టంభనలుంగా రాబోయే వైస్రాయి ఏమీ చెయ్యలేని స్థితిలో ఉండకూడదు.

లిన్‌లిత్‌గో తన వైస్రాయిపదవినుండి పోతే, ఆయనతోబాటు ఇండియాకార్యదర్శియగు ఆమెరీకూడా పోవాలి.

పాతివైస్రాయిపోయి కొత్తవైస్రాయి రావడంవల్ల కొత్తఅధ్యాయం ప్రారంభం కావాలి.

డెయిలీ హెరాల్డు పత్రిక

"ప్రస్తుత పరిస్థితులను గూర్చి గాంధీజీకి ఎటువంటి అభిప్రాయములు కలవో యీ దేశంలో ఎవరికైనా తెలియునా?" అని ఎమెరీగారు ప్రశ్నించిరి. "దానినిగూర్చి తెలిసికొనడం మంచిదికాదు" అని వారే జవాబుచెప్పిరి.

కాని, బ్రిటిషుమాతృదేశంలో చేరిన ఎమెరీగారు ఏదైన పెద్ద పొరబాటుచేస్తే అందుకు బ్రిటిషు ప్రజాప్రతినిధిబృందమయిన యీ పార్లమెంటు సభ్యులర్గమే నిందింపబడవలసియున్నది. ఈ పార్లమెంటు పేరుతోనే వావెలు కొత్త వైస్రాయిగా నియమించబడినది.

పార్లమెంటుసభలో కార్మికపక్ష సభ్యులను లిబరలుపార్టీ సభ్యులను కమ్యూనిస్టు మెంబర్లున్ను లిన్‌లిత్‌గోగారి యుపన్యాసమును చూచి చాలా విసాదభరితులైరి. ఆ ఉపన్యాసము చాలా అయుక్తముగానూ, అవాంఛనీయముగానూ ఉన్నదనియు, అది వారి కడపారి కఠిన ప్రహారణముగా ఉన్నదనియు ఆ సభ్యులు గర్హించిరి.

త్వరలో ఫ్రాన్సుపై దండయాత్రా?

జర్మనీపతనం కొన్ని నెలలలో

భవిష్యత్కార్యక్రమ నిర్ణయానికి చర్చిల్-రూజ్వెల్టుల సమావేశం?

వాషింగ్టను, ఆగస్టు 5:—

త్వరలో బ్రిటిషు ప్రధాని చర్చిలుగారును అమెరికా సంయుక్తరాష్ట్రముల అధ్యక్షులగు రూజ్వెల్టుగారును సమావేశమగుదురని ఇచ్చటి ప్రముఖులు అనుకొనుచున్నారు. శక్తిరహితమును నిస్సారమును అగు ఇటలీ లొంగిన ట్లుప్పుకొన్నను లొంగకపోయినను ఒకటే కనుక ఆదేశము విషయము ఆలోచించవలసిన పనిలేదు. ఇటలీలో ప్రవేశించి జర్మనీవంకకు పురోగమనము సాగించుటవల్లను ఇతర పద్ధతులవల్లను జర్మనీని శీఘ్రముగా ఓడించు ఉపాయమును ఆలోచించుట మాత్రము అవసరమగుచున్నది. మిత్రమండలి పైని కాధికార వర్గము ఇందుకు సన్నాహములు చేయుచున్నది. చర్చిలు రూజ్వెల్టుగార్లు ఈ అంశమునే ప్రధానంగా విచారింతురు. జపానుతో యుద్ధమెట్లు సాగించవలె ననుటనుగూడ చర్చింతురు.

మిత్రమండలి యుద్ధకార్యక్రమం

రాయిటరు ప్రత్యేక విలేఖరి ఈ క్రింది ముఖ్యమైన సంగతులు కొన్ని బయటపెట్టెను. "సిసిలీలో కటేనియా మిత్రవశమగుటవల్ల ఇక మెస్సీనాలో మాత్రము యుద్ధము జరుగును. అంతటితో సిసిలీ యుద్ధము సమాప్తమగును. సమాప్తమైన కొలది రోజులలోనే మిత్రసేనలు ఇటలీలో ప్రవేశింపగలవు. జర్మనుసేన లప్పుడే ఇటలీలోనికిపోయి అక్కడ యుద్ధమునకు సిద్ధము చేయుచున్నవని తెలిసినది. బడాగ్లియో మంత్రివర్గము నేటి సమావేశంలో బ్రిటను సంధిమరతులను నిరాకరించుటకు నిశ్చయించియుండినను, ఇటలీలో మిత్రసేనల ప్రవేశము పురోగమనము అందువల్ల ఏమాత్రమును వినుకబడవు.

ఫ్రాన్సుపైనను దండయాత్ర

ఇటలీలో పోరుజరుగుచున్న సమయమనే బ్రిటను, ఫ్రాన్సు ఉత్తర భాగముపై దండెత్తవచ్చును. అప్పుడు జర్మనీ, ఫ్రాన్సుకును ఇటలీకిని బాహుళ్యముగా సేనలను పంపవలసియుండును. యూరోపు తూర్పు భాగమున రష్యనులను నిలువరించవలెను. బాల్కను దేశములలో మిత్రసేన అడుగు పెట్టకుండ రక్షించుకొనవలెను.

జర్మనికి కావలసినంత సైన్యము లేదు

ఇన్ని పనులకు కావలసినంత సైన్యము జర్మనీకి లేదు. రష్యాలో ఓటెలంలో అపజయమున కిదే కారణము. బ్రిటిషు అమెరికనుసేనలు దక్షిణ యూరోపుపై దండెత్తుచుండుటవల్ల అక్కడ కాపుదలకు సేనలను కొన్నిటిని జర్మనీ ఉంచవలసి వచ్చెను. లేకున్న ఓటెలుకు కావలసినంత సైన్యమును పంపి ఆ నగరము తన చేతినుండి జారిపోకుండ కాపాడుకొనియుండగలిగెడిది. అన్ని వైపులనుండి ఏకకాలమున ఏర్పడుచున్న పత్తిడి నెదుర్కొనుటకు తగినంత సైనికబలము జర్మనీకి లేదని దీనినిబట్టి స్పష్టమగుచున్నది.

జర్మనీపతనం కొలది నెలలలో?

దీనినిబట్టి చూడగా జర్మనుసైన్యం నాశనమై జర్మనీ లొంగిపోవుట, కొలది నెలలలోనే సంభవమని నిర్ధారణగా చెప్పుటకు వీలున్నది. యుద్ధమర్మములు తెలిసిన అనుభవజ్ఞులీ రీతిగానే చెప్పుచున్నారు.

పసిఫికు యుద్ధసంఘ సభ

యూరోపులో యుద్ధం త్వరలో ముగియుననే భావం

లండను, ఆగస్టు 5:—

నిన్న మధ్యాహ్నం సెం. 10 దాటింపు వీధిలో జరిగిన పెసిఫికు యుద్ధసంఘసభకు ప్రధాని చర్చిలుగారు అధ్యక్షత వహించారు. బ్రిటిషు మంత్రులు సర్వీసుల సలహాదార్లతోపాటు నెదర్లాండ్సు ప్రధాని వైనా విదేశాంగమంత్రి, వైనారాయబారి, నెదర్లాండ్సు రాయబారి, అడ్మిరలు సెల్‌హెల్ ప్రిన్‌గార్లు సభకు హాజరైరి.

పెసిఫికు యుద్ధసంఘసభకు చర్చిలు ప్రధాని అధ్యక్షత వహించుటలో గొప్ప విశేషమున్నదని యిక్కడ కొందరు అనుకొంటున్నారు. ముసోలీనీ పతనము అట్లాంటికులో జలాంతర్గాముల ఉపద్రవమును అరికట్టుటము, జర్మనీపై ఉగ్రమైనవిమానదాడులు సాగుటకుగల అవకాశాలు రష్యాలో జర్మనులపై సోవియట్ల విజయాలు యివన్నీ ఆలోచించుచూస్తే యూరోపులో యుద్ధము మొదట అనుకొన్నదానికంటె చాలా త్వరలోనే ముగియునని ఆశలు పొడముచున్నట్లు యిక్కడ అభిప్రాయమై యున్నది.

జర్మనీకి స్వీడెన్ చెంపపెట్టు

స్వీడెనుద్వారా జర్మనుసైనిక రాకపోకలు బంద

స్టాక్‌హోము, ఆగస్టు 5:—

జర్మనుసైన్యమును యుద్ధసామగ్రియు స్వీడెనుద్వారా, నార్వేకు రాకపోకలు జరుపుట కనుమతించుచు వెనుక స్వీడెను ప్రభుత్వము జర్మనీతో ఒడంబడిక చేసికొనియుండెను. ఆ ఒడంబడికను ఇప్పుడు స్వీడెను ప్రభుత్వము రద్దుచేసికొన్నది. జర్మనీ స్వీడెనులు నేడు వెలువరచిన సమష్టి ప్రకటనలో ఈ సంగతి కలదు. ఆగస్టు 20 వ తేదీ నుండి జర్మనుసైన్యమును ఆగస్టు 15 వ తేదీనుండి జర్మను యుద్ధసామగ్రియు స్వీడెనుద్వారా పోవుటకు వీలుండదు.

జర్మనీ ప్రతిక్రియ చేయజాలదు?

1941 లో ఉన్నబలమే జర్మనీకి ఇప్పుడున్నయెడల స్వీడెను ఈవిధంగా తోకాడించిన జర్మనీ ఊరకనేడికి కాదు. వెంటనే తన సేనను ఆదేశమునకు పంపి యుద్ధమునకు పంపి చేయవలసినంతయు చేసెడిది. స్వీడెను దారి యివ్వకపోవుటవల్ల నార్వేకు జర్మనీ సైన్యరాకపోకలు కష్టతరమగును. నార్వేలోనున్న తన సేనకు జర్మనీ, సైనిక సహాయముగాని సప్లయిలుకాని పంపుట చాలా దుష్కరమగును. స్వీడెను ఇప్పుడు దేనికొన్న నిర్ణయమే ఇందుకు కారణమైనను జర్మనీ ఆదేశముపై దెబ్బకొట్టుటకు సమర్థముగా లేదు. ఆదేశ మిదివరకటివలె బలహీనస్థితిలో లేదు. జర్మనీ ఇదివరకటివలె బలంగానులేదు. స్వీడెను 7 లక్షలమంది ఆరితేరిన సైనికులను తయారు చేసికొనియున్నది. వారితో పోరవలెననుచో సమానసంఖ్యగల సైనికులైనను అనగా 50 డివిజనులైనను ఇందుకుగాను ప్రత్యేకముగా నుండవలెను. కాని ఒక ప్రక్క రష్యాతోను ఒకప్రక్క బ్రిటిషు అమెరికను సైన్యములతోను పోరుసలుపుచు, జర్మనీ 50 డివిజనులు స్వీడెను సేనను స్వీడెనుతో యుద్ధమునకుగాను ధారపోయుటకు సిద్ధపడజాలదు. కాకపోయిన, జర్మనీ ఆర్థికముగా మాత్రం ప్రతీకారము చేయవచ్చును. దక్షిణ అమెరికాకు స్వీడెను దేశపు ఎగుమతులను ఎక్కించుకొని పోవు నావలను ముంచుటకు ప్రారంభించవచ్చును. జర్మనీ స్వీడెనుకు చేయుచున్న బొగ్గు ఎగుమతులను నిలిపివేయవచ్చును.

ఆర్థికంగా జర్మనీకి నష్టం

కాని మిత్రమండలి విమానదాడు లిప్పటివలె తీవ్రముగా కొనసాగుచో జర్మనీ తమ సేనలకు బొగ్గు పంపించవలెనని అనుకొన్నను గూడ పంపించుటకు వీలులేకపోవునన్న సంగతి స్వీడెను ప్రభుత్వమునకు తెలియకపోలేదు. తమదేశమున జర్మనీకి గుడిఇనుము, కుంత్రములు పంపుట మానుకొన్నచో జర్మనీలో యుద్ధపరిశ్రమలు చాలారకముల స్తంభించవన్న సంగతియు ఆ ప్రభుత్వము గ్రహించకపోలేదు.

ఒడంబడిక రద్దుఫలితంగా నార్వేతో సంబంధము తెగిపోవుటవల్ల జర్మనీకి ఇది పైనికంగా నష్టకరము. ఇనుము యంత్రములు దిగుమతు లాగిపోవును కనుక ఆర్థికంగా నష్టకరము. ఇంతకన్న గొప్ప నష్టము స్వీడెనువంటి చిన్న దేశము తనను ఢీకొట్టుట జర్మనీ పరువు ప్రతిష్ఠలకు కలుగుచూసి, ఇతర దేశములకును జర్మనీ యెడల భయము తగ్గిపోవచ్చును.

ఇటలీ మంత్రివర్గ సమావేశము

ఫాసిస్టు సంస్థలరద్దు

లండను, ఆగస్టు 5:—

ఇటలీ మంత్రివర్గము మూర్ఖులు బడాగ్లియోగారి అధ్యక్షతను నేటి సాయంత్రం 5 గంటలకు సమావేశమైనట్లు ఇటాలియను జర్మను రేడియోలు ప్రకటించెను. తమదేశపు సత్సంప్రదాయములకు విరుద్ధమగు శాసనములను రద్దుచేయుటకును, ముసోలీనీ కాలంలోనే ఫాసిస్టు యువకసంఘములను అర్నాల్డో ముసోలీనీ ఇన్‌స్టిట్యూటు అనుసంస్థను రద్దుచేయుటకును, ఫాసిస్టుపార్టీని తొలగించిన విశ్వవిద్యాలయాధ్యాపకులకు తిరిగి ఉద్యోగము లిచ్చుటకును, లిబియానుండి తిరిగివచ్చిన పిల్లల అభివృద్ధికి గాను డబ్బు వెచ్చించుటకును మంత్రివర్గ సమావేశంలో నిర్ణయింపబడెను.

మరల యెప్పుడు విమానదాడి జరుగునో అని రోమునగరము అనుక్షణము భయపడుచున్నది.

తటస్థరాజ్యాలు-యుద్ధనేరస్థులు

స్విస్‌పత్రికల అధిక్షేపణ

జ్యూరిక్, ఆగస్టు 5:—

యుద్ధనేరస్థులకు తటస్థరాజ్యాలు ఆశ్రయమొసగరాదని బ్రిటను అమెరికాదేశాలు చేసిన హెచ్చరికనుగూర్చి స్విస్ పత్రికలు విమర్శచేస్తూ తగనివారికి ఆశ్రయము యివ్వడం తమ యిష్టం కాకపోయినను యీ విషయమున యుద్ధకక్షిదార్లకు దేశాలు చెప్పిన రీతిని తటస్థదేశాలు ఒప్పుకొనేయెడల నాటి స్వతంత్ర రాజ్యాధికారమునకు భంగము కలిగినట్లగునని అభిప్రాయం జెలిపెను.

స్విట్జర్లాండు స్వతంత్రదేశానికి యుండే హక్కును పురస్కరించుకొని తను నిర్ణయము చేయగలదు. విదేశాలు చెప్పినట్లు నడుచుకొనేయెడల స్వతంత్రదేశమునకు యుండే హక్కు పోవునని జెనిట్ డిలానీను పత్రికవ్రాసెను.

కటానియా మిత్రసేనలు ఆక్రమించినవి

సిసిలీసంరంభం చరమస్థితికి వచ్చింది

ఉత్తరాఫ్రికా, ఆగస్టు 5:—

కాటానియా మిత్రసేనల వశమైనదని అధికారరీత్యా నేడు ప్రకటింపబడెను

పాలెర్మోకూడా ఆక్రమింపబడెను

కాటానియాకు 10 మైళ్లదూరంలో లోతట్టుగా, ఎట్నాపర్వత దక్షిణ చరియలలోనున్న పాలెర్మో అను పట్టణంకూడా మిత్రసేనలచే పట్టుకొనబడెను. కాటానియా నుంచి ఆడ్రానోకు ఎట్నాపర్వతం చుట్టు తిరిగిపోయే రోడ్డు మీద పాలెర్మో పట్టణం కలదు.

కాటానియా ఖాళీచేయబడెనని జర్మను ఓరరుసీన్ రేడియోకూడా నేటిసాయంకాలం ప్రకటించెను.

కాటానియా ఆక్రమణతో సిసిలీ దండయాత్ర ముగియుచున్నది. ఇప్పుడు చిట్టచివరిఘట్టంలో ఉంది. బ్రిటిషు అష్టమ సైన్యం చాలా వేగంగానే ముందుకు రాగలైను. అయినప్పటికీ కాటానియావద్ద పోరాటము చాలా దీర్ఘంగానే జరిగింది. ఇక్కడ జర్మనుసేనలు కేంద్రీకరింపబడి యుండెను. చాలా పట్టుదలతో పోరాడెను. ఇచటఅనేక ఏరులు నదులు చిందర వందరగా ఉండుటవల్ల ఇచట శత్రుసేనలు ఆత్మరక్షణకై చాలా సమర్థంగా పోరాడగలైను. అందువల్లనే బ్రిటిషు అష్టమసైన్యం అతి వేగంగా ముందుకు పోజాలకపోయెను.

ఎట్నావద్ద జర్మనుసేనల తిరోగమనం

ఎట్నా పర్వతమునకు ఇరువైపులనున్న జర్మనుసేనలు దెబ్బతిని చెల్లాచెదరై అంతకంతకు పోవుచున్నవి.

ఎట్నాపర్వత ఉత్తరప్రాంతపు చరియలలో జర్మనుసేనలు కొత్త స్థావరము లేర్పరచుకొనుచున్నవి. వెనుకకు పారిపోవుచున్న జర్మనులను మిత్రసేనలు వెంటాడి తరుముచున్నవి.

ఎట్నాపర్వత పీఠమునకు మిత్రసేనల పురోగమనం

ఎట్నాపర్వత పాదపీఠమునకు చేరుటకై బ్రిటిషుసేనయున్నూ, కెనడాసేనయున్నూ, ఒక్కొక్క గజముందుకు పోవుచున్నది. కాని తీవ్రంగా పోరాడి పోవలసి వచ్చుచున్నది. ఇంత తీవ్రంగా జర్మనుసేన ఇదివరకెన్నడును పోరాడి యుండలేదు. అడ్రానోవద్దనున్న రష్తాయున్నూ వైలు మార్గమున్నూ మిత్రవిమానాలుచేసిన బాంబులుకల్ల చాలా ధ్వంసమైనవి.

మిత్రసేనలింకను ఎట్నారోడ్డుకు మధ్యగా అడ్డంగాపోయి దానిని ఇంకా ఛేదించలేదు. కాని, అచట శత్రుసేనలకు రసాదారీ సాగకుండా చేయబడెను. మిత్రసేనల పురోగమనంవల్ల సిసిలీలోని జర్మను సైనికబలం రెండు భాగములుగా ఛేదింపబడినట్లయినది.

జర్మనులు కొలహరణం కోసం పోరాడుచున్నారు. జర్మనులు వెనుకకు పారిపోవుటలో ముఖ్యమైన సైనిక పటాలములను మాత్రమే వెనుకకు తీసికొనిపోవుచున్నారు. జర్మనులు కృతనిశ్చయులై పోరాడిచోట మాత్రము జాగ్రత్తగా పోరాడుచున్నారు.

ట్రాయినా యుద్ధం

ట్రాయినావద్ద మూడురోజులు యుద్ధం చేశారు. అది ఎత్తియిన కొండలలో ఉన్న పట్టణం. మెస్సీనాకు పోయే రోడ్డు మీద ఉంది. అటుమెస్సీనా వైపుకే జర్మనుసేనలు వెనుదిరిగిపోవుచున్నది. అందువల్ల ట్రాయినా వద్ద తీవ్రంగా జర్మనులు యుద్ధంచేశారు.

కాటానియా ప్రాముఖ్యము

సిసిలీలో పాలెర్మో చాలా పెద్దనగరము. దానితర్వాత చెప్పదగినదికాటానియానగరం. రెండున్నలక్షల జనాభా గలదు. పెద్ద రైల్వేజంక్షను ముఖ్యమైన విమానాశ్రయం ఇక్కడ ఉన్నది. పెద్దనౌకలు నిలుచుటకు తగినరేవు కలదు. మెస్సీనాకు, రెగ్గియానికీ, పాలెర్మోకు పోయేరైల్లుఇక్కడనుంచిపోవును. ఇచట రసాయనవస్తువుల ఫ్యాక్టరీకలదు. గంధకం ఇక్కడనుంచి ఎక్కువగా రవాణాయగుచున్నది. ఈ పట్టణానికి దిగువగా చాలా సారవంతమైన పల్లపు మైదానభూమి విస్తరించియున్నది. సిసిలీలో ఇది జర్మను సేనల స్థావరం.

గెర్బిసీ విమానాశ్రయము

కాటానియాకు పశ్చిమంగా 12 మైళ్లలో విమానాశ్రయాలు కలవు. ఆ 9 విమానాశ్రయాలున్నూ గెర్బిసీవద్దనున్న పెద్ద విమానాశ్రయమున్నూ మిత్రసేనల స్వాధీనములో నున్నవి.

మెస్సీనాకు దాడి సాగించుట

పై చెప్పిన విమానాశ్రయాలకు 60 మైళ్ల దూరములోనే మెస్సీనాఉన్నది. మెస్సీనా వద్ద కట్టడపటి పోరాటమును శత్రువు సాగింప వచ్చును. మెస్సీనా వైపుకు ఇక మిత్రసేనలు అతి వేగముగా దండయాత్ర సాగింపగలవు.

సాన్‌ఫ్రాటెల్లోవద్ద అమెరికనుసేన

వాషింగటను, ఆగస్టు 5:—

సాన్‌ఫ్రాటెల్లోకు సుమారు రెండు మైళ్లదూరములో అమెరికను 7 వ సైన్యం కన్నదని అమెరికా యుద్ధశాఖా కార్యదర్శి యగు స్టిమ్సుగారు నేడు ప్రకటించిరి.

అమెరికను సైనికనష్టం

అమెరికను సైన్యంలో సిసిలీలో జూలై 22 వ తేదీవరకు 6741 మందికి నష్టం కలిగెను. హతులైన 500 మంది ఆ సంఖ్యలో చేరియున్నారు. 3871 మంది గాయపడిరి. 2370 మంది కన్పించుటలేదు.

బ్రిటిషు సైనికులలో కలిగిన జననష్టం ఇంతకంటె హెచ్చుగాలేదు అని స్టింసుగారు చెప్పిరి. శత్రుసేనలనష్టం చాలా హెచ్చుగానే యున్నదనిరి.

ఒకలక్ష శత్రుసైనికులు యుద్ధఖైదీలు

ఒక లక్షమంది శత్రుసైనికులు యుద్ధఖైదీలుగా సిసిలీలో పట్టుకోబడిరని స్టింసుగారు చెప్పిరి.

చైనాపై జపాన్ వారి విమానదాడుల్

వాషింగటన్, ఆగస్టు 5:—

జపానువారు మళ్లీ చైనాపై విమానదాడులు ప్రారంభించినట్లును, అమెరికను విమానాశ్రయాలను వారు తీవ్రముగా బాంబులు వేస్తున్నారనియు, అమెరికా యుద్ధకార్యదర్శి పెట్టర్సన్‌గారి రేవాళ చెప్పిరి. కొంత ప్రాణనష్టము ఆస్తినష్టము కలిగినట్లును పలు శత్రు విమానదాడులను భగ్నమొనర్చినట్లుకూడా వారు తెలిపిరి.

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయున

దేమనగా 1948-44 నకు పశ్చిమ గోదావరి జిల్లాబోర్డు యాజమాన్యములో కల ఆయుర్వేద వైద్యశాలలకు ఆయుర్వేద మందులు, పథ్యాలు సప్లయిచేయు నిమిత్తము ప. గోదావరి జిల్లాబోర్డు అధ్యక్షులచే సీలు చేయబడిన క్రొత్త టెండర్లు ది 17-8-48 తేదీ సాయంకాలము 4 గంటలవరకు తీసికోబడును. టెండరు నోటీసున్నూ, టెండరు ఫారమున్నూ, పని భూస్తుపై జిల్లాబోర్డు ఆఫీసు నుండి సప్లయి చేయబడును.

(సం.) గ్రంధి వెంకటరెడ్డి,
ప్రెసిడెంటు, ప॥ గో॥ జి॥ బోర్డు, ఏలూరు.

నోటీసు

ఇందు మూలముగా సకలజనులకు

తెలియజేయడం యేమనగా నాయొక్క పెద్ద కొమారుడైన పెద్దరామయ్య సుమారు 20 సంవత్సరములవాడు 4-5 నెలలనుంచి వొక విధమైన పున్మాదావస్థతో వుంటూ వుండి యిప్పటికి సుమారు 22 రోజులనుంచి యెక్కడికి పోయినాడో కనిపించలేదు. కావున, వానివల్ల యెవరుగాని, ఆయన పత్రములుగాని, బొండ్లుగాని, విక్రయములు గాని, యింకా యేవిధమైనవి గాని వ్రాయించుకొన్న పత్రమున యే న్యాయకోర్టులలో నెల్లతగినదిగా వుండవని తెలుపడమైనది.

వై. తిరువెంగళయ్య,
ఉయ్యాలవాడ,
కర్నూలుజిల్లా, కోవెలకుంట్ల తాలూకా

టెండరు నోటీసు

మద్రాసు కార్పొరేషను, మద్రాసు స్పెషల్ వర్క్సు డిపార్టుమెంటు

కాంట్రాక్టు డి. ఎం. నెం. 134:— 50,000 ఘన అడుగులు 1½ అంగుళాల యిటుక ముక్కలు సరఫరా చేయుటకు.

పైన తెలిపిన సరకును సరఫరా చేయుటకు ది 1948 సం॥ ఆగస్టు 19-వ తేదీ సాయింత్రం గం. 3 ల వరకు, కమీషనరుగారిచే టెండర్లు తీసుకొనబడును. స్పెషల్ ఇంజనీరుగారివద్ద టెండరు ఫారం ఒకటింటికి రు. 1 చొప్పున చెల్లించి పుచ్చుకొని పదరు నిర్ణీతఫారమునందే టెండర్లు దాఖలుచేసుకొనవలెను. కార్పొరేషను ఖజానాలో రు. 100 లు టెండరు డిపాజిట్టుగా చెల్లించి, పదరు చలానా రసీదును ప్రతి టెండరుతోను జతపర్చవలెను.

రిప్లై బిల్డింగ్సు, 5—8—48. } ఓ. పుల్లారెడ్డి, కమీషనరు.

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు, నార్త్ బీచిరోడు-మద్రాసు.

లోకల్ ఆఫీసులు: ఎస్ప్లనేడ్, మౌంటు రోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయ నగరు, పురసవాకం.

మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనచోట్లను బొంబాయిలోను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.

అనుమతిపొందిన మూలధనము రు. ఒకకోటి
యిన్యూచేయబడి చందా వేయ
బడిన మూలధనము రు. 60,00,000
చెల్లించిన మూలధనము
(30-6-48) రు. 27,57,336
రిజర్వు వగైరా ఫండులు రు. 28,01,800
మొత్తం రాబడులు రు. 8 కోట్లకు పైగా

సేవింగ్సు బ్యాంకు అకౌంట్లు రు 5/- లు నుండి పైగా తీసికొనబడును. దినవారీ నిలవ మీద వడ్డీ సాలుకు 2½% చొ॥ న యివ్వబడును.

ఎన్. గోపాలఅయ్యర్,
కార్యదర్శి.

కుష్ఠు, బొల్లివగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటి చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

HEWLETT'S

హ్యూలెట్సు మిక్చర్
ఎల్లప్పుడు
అజీర్ణము
కడుపులోని
వ్యాధులకు
ఏనయస్సునైనను
సరపాయకరమైనది.
10 ఔన్సుసుపైగా కొంటివారి
కిమిస్టు లందరివద్దను, బజార్లలోను దొరకును.

గంటలపంచాంగం

స్వభాను సం॥ శ్రావణ శు॥ షష్ఠి
1948 సం॥ ఆగస్టు 7 శనివారం
శ॥ మ॥ సా॥ 5-26 చిత్త రా॥ 12-59 వర్జ్య ఉ॥ 8-28 ల 10-8 కు.

శు॥ సప్తమి ఆగస్టు 8 ఆదివారం
ఆ॥ మ॥ సా॥ 5-12 స్వాతి రా॥ 1-18 శేషం వర్జ్యం ఉ॥ 8-17 కు.



ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ శ్రావణ శు॥ పంచమి శుక్రవారము.

నాగరిక లక్షణంకాదు

భూగర్భగుహలు, చీకటికొట్లు నిందితులపై చిత్ర విచిత్రమగు హింసలు, ప్రాతకాలపు రాజులు నిరంకుశ పరిపాలనా చరిత్రలో వినుచుందుము. ఆ పద్ధతులు, ఆటవికములనీ, అనాగరకములనీ, బ్రిటిషు జాతీయులు గర్హించు చుందురు. అట్టి పద్ధతులను బ్రిటిషు జాతీయులు అందరకంటెను ముందుగనే వదలిపెట్టి, నిర్దుష్ట మగు నేరాన్వేషణా పద్ధతులను, న్యాయ విచారణాసిద్ధాంతములను ఏర్పరుచుకొంటి మని గర్వించుచుందురు; బ్రిటిషు ప్రభుత్వం, చైనా జపాను మొదలగు స్వతంత్రమగు ఆసియా దేశాలతో మొదట సంబంధముల నెలకొల్పుకొనినపుడు, ఆ దేశములందు, నేరాన్వేషణలయందును విచారణయందును అనుసరింపబడు పద్ధతులు అనాగరకమను కారణముచేతనే, ఆ యాదేశముల న్యాయస్థానముల అధికారమునుండి తమ పౌరులను మినహాయింపవలసిన దని గోరుచు వచ్చిరి. ఈ సందర్భమున "నిందితునిపై నేరము బహిరంగ విచారణయందు నిస్సంశయముగ ఋజువగువరకు అతడు నిర్దోషిగనే పరిగణింపబడవలెన"ను తమన్యాయసిద్ధాంతమును బ్రిటిషు జాతీయులు సగర్వముగ ప్రకటించుకొనుటయందేమాత్రము తప్పులేదను విషయమును, గూడ అంగీకరింపవలసియున్నది.

కాని ఢిల్లీ కోటయందలి భూగర్భగుహలు గురించియు, వానిని నిర్మించుటయందు తమ యుద్దేశమును గురించియు లెజిస్లేటు కౌన్సిలునందు ప్రభుత్వసభ్యుడు నిచ్చిన ప్రత్యుత్తరముల గాంచినయెడల బ్రిటిషు అధికారవర్గము ఉత్తమమగు నా ధర్మసూత్రములనుండి పతితమై, ఆంగ్ల జాతీయులు గర్హించుచుందు, అనాగరక మగు క్రూర హింసలకు దిగుచున్నదను అభిప్రాయమును తప్పించుకొనుట కష్టము. ఢిల్లీ కోటయందు నేల మట్టమునకు 16 అడుగుల లోతున నీ కొట్లు నిర్మింపబడెననియు, సూర్యకిరణములు సరాసరిలోనికి పడకపోవుటచే నా కొట్లు చీకటిగనే యుండుననియు, ప్రభుత్వసభ్యుడు తన సమాధానమునందంగీకరించెను కాని అసలీ కొట్లనెందుకు నిర్మింపవలసి వచ్చెనో మాత్రము దెలుపలేదు! కారాగృహముల నిర్మించుటకు ఢిల్లీ కోటయందు, భూమి పైభాగమున తగినంత ఖాళీస్థలము లేకపోయెనా! ప్రభుత్వసభ్యుని సమాధానమును చూచినయెడల, ఆ భూగర్భగుహలు నిర్మింపబడిన ప్రదేశపుమూట యెటులున్నను వానికి ముందు, భూమిపైభాగము ఖాళీగా నున్నటులే గన్పించుచున్నది. అట్టిచో, ప్రభుత్వమువారు ఈ కొట్లను, ప్రత్యేకముగ, సూర్యకిరణములు పడని భూగర్భము నిర్మించుటకు కారణ మేమి? వెలుతురు లేని యెడల మనుష్యుల ఆరోగ్యము చెడిపోవునను విషయము ప్రభుత్వము వారికి దెలియదా? తెలిసియు నిర్బంధితులను ఇట్టి చీకటి కొట్టులందు నివసింపజేయుటయం దర్థమేమి?

ఈ కొట్లనుపయోగించు విషయమున ప్రభుత్వమువారి యుద్దేశములను కౌన్సిలు సభ్యులకు వివరించుచు న్యాయస్థానములు నేరారోపణల గావించుటకు పూర్వము నేరములగురించి పోలీసువారు ప్రశ్నింపదలచిన నిందితులచట నుంచ దలచితి మని చెల్లడించిరి. న్యాయస్థానములలో నేరస్థులుగ నిర్ణయింపబడిన ఖైదీలనే, ఇట్టి కొట్లయం దుంచుట అమానుషము. అట్టిచో, న్యాయస్థానమున నేరమైనదో పింపబడనట్టియు, నేరము ఋజువుగా నట్టియు వ్యక్తులు బట్టి గుహలం దుంచుట మరింత గర్హ్యము గా దా. నిందితులచే నేరము నొప్పించుటకు గాను హింసాపద్ధతుల నవలంబించరాదని గదా, బ్రిటిషు న్యాయసూత్రము. నేరములు నొప్పించుటకు క్రూరచర్యల ననుసరించుట ఆటవికమనికదా, బ్రిటిషు ధర్మశాస్త్రములు ఘోషించుచున్నవి. అనలు చీకటి కొట్టునం దుంచబడిన వ్యక్తి నుతినిలచుటయే కష్టము. అందును భూగర్భమునందలి కొట్టునం దుంచబడిన వ్యక్తియొక్క మానసికస్థితిని గురించి వేరుగ చెప్పనక్కరలేదు. అట్టి కొట్టునందు, పోలీసులచే ప్రశ్నింపబడుటకు నిర్బంధితుని రెండు నెలలవరకుంచుట కధికారము లొసగబడెనట!

నిర్బంధితునిచే నేరము నొప్పించుటకు ఈ కొట్లలో నాతనిపై క్రూరచర్యలు ప్రయోగింపబడునా యని కుంజ్రూగారు ప్రశ్నింపగా, లేదని స్మిత్తుగారు సమాధాన మొసగిరి. వారనినట్లు, ఈ కొట్లయందలి నిర్బంధితులపై అదనముగ హింసాచర్యల నధికారు లుపయోగింపపోవచ్చును. కాని, ఇట్టి భూగర్భపు కొట్టునం దుంచుటయే ఒక క్రూరచర్య యనువిషయమును గాదనగలరా! లేనిచో, పోలీసు అధికారులచే ప్రశ్నించుట కుద్దేశింపబడిన నిందితులను, ఇదివరకు వలెనే ఇపుడు గూడ, ఇతరకారాగారములం దేల యుంచగూడదు? ప్రత్యేకముగ వారి నీ భూగర్భపు కొట్టులలో నికే ఏల తీసుకొనవలెను! సామాన్య నేరస్థుల నందర్భమునను ఇట్టి పద్ధతు లనాగరికలక్షణము గాదు. అట్టిచో, రాజకీయ నిందితులను ముఖ్యముగ ఇట్టి కొట్టులలోనుంచి, పోలీసు అధికారులచే వారిని ప్రశ్నింపచేయుట మరింత ఆక్షేపణీయమగుటయేగాక ఏవేశము గూడ గాదు. కనుక అధికారవర్గము ఈ "భూగర్భపు కొట్ల పద్ధతిని" వెంటనే తొలగించి ఆంగ్ల పరిపాలనాసభ్యతను కాపాడుకొనెదరని ఆశించెదము.

కామన్సులో ముఖ్య విషయమైన ప్రకటన

సెప్టెంబరునిష్టరు, ఆగస్టు 5:— విరామం తరువాత సెప్టెంబరులో కామన్సుసభ సమావేశమయ్యే మొదటి రోజున యుద్ధపరిస్థితుల విషయమై ఒక ప్రకటన గావింపబడుననియు చర్చకు కూడా అవకాశ మొసగబడుననియు బ్రిటిషు విదేశాంగమంత్రి ఈడెనుగారి వాళ్ళ కామన్సులో ప్రకటించిరి.

ఇండియాలో అసిస్టెంటు అండర్ సెక్రిటరీ

లండను, ఆగస్టు 5:— శ్రీ. హెచ్. బాకంస్టరు సి. ఐ. ఇ. గారిని తాత్కాలికముగా ఇండియాకార్యాలయం అసిస్టెంటు అండర్ సెక్రటరీగా ఇండియా కార్యదర్శి నియమించెనని అధికారికత్యా ప్రకటింపబడెను.

హిందూ ధర్మశాస్త్ర క్రోడీకరణము

స్టేట్ కౌన్సిలులో చర్చ

శ్రీ నారాయణమెహతా తీర్మానమునకు ఆమోదము

న్యూఢిల్లీ, ఆగస్టు 5:— నేడు స్టేట్ కౌన్సిలువారు అనధికార తీర్మానములను చర్చించిరి. హిందూ ధర్మశాస్త్రమును సర్వతోముఖముగా సవరించుటకును, క్రోడీకరించుటకును 'హిందూలా కమిటీని' పునర్నిర్మింపవలెనని ఆర్. బి. శ్రీ నారాయణ మెహతాగారు ప్రతిపాదించిన తీర్మానమును సభవారు రాజీనామా చేసిరి.

మెహతాగారు తీర్మానమును ప్రతిపాదించుచు రావు కమిటీవారు నిర్వహించిన మహత్తర కార్యమునుగూర్చి ప్రస్తావించి ఈ సేవను ప్రభుత్వమువారుగూడ శాసనసభలో అంగీకరించియుండిరని చెప్పెను. హిందూధర్మశాస్త్ర క్రోడీకరణ, సవరణ విషయమై గావించిన వాగ్దానములను ప్రభుత్వమువా రెందుకు చెల్లింపలేదు? అభివృద్ధినిరోధకములను శత్రువులను మరికొందరిని కార్యనిర్వాహకవర్గములో చేర్చుట యిందుకు కారణమా? అని మెహతాగారడిగిరి. సమగ్రమూలముగా హిందూధర్మశాస్త్రము మారుటవసరమనియు, ప్రభుత్వమువారు ప్రారంభించిన మంచిపనిని సాగించుట అవసరమనియు ఆయన చెప్పెను.

పి. ఎన్. సప్రూ

సప్రూగారుగూడ రావుకమిటీచేసిన పనిని ప్రశంసించి, హిందూసంఘమును నవీనమైనదిగాను, పూర్వములవలె బలవీర్య సంపన్నమైనదిగాను చేయుటకుగాను హిందూ ధర్మశాస్త్రములో సవరణ లవసరమని చెప్పెను.

పూర్వాచారపరాయణులకు రక్షణలు

శాసనసభయందలి మెజారిటీసంఘము క్రైస్తవదేవాలయములనన్నిటిని పడగొట్టవలెనని తీర్మానించి తమనిర్ణయమును అమలుపరుచుచో నేమనును? ఇట్లు జరుగకుండ ఏకోపాఖండమునందలి రాజ్యాంగ విధానములలో రక్షణ లున్నట్లు ఈ దేశములోగూడ మైనారిటిసంఘములకును, పూర్వాచారపరాయణులకును రక్షణ లుండవలెను. అని రాయబహద్దూర్ లాలా రామశరణదాసుగారు చెప్పిరి.

ప్రభుత్వంవారి తాటస్థ్యము

ప్రభుత్వపక్షమున ప్రశ్నోత్తరమొసంగుచు రెజిస్లేటివ్ డిపార్టుమెంటు డెప్యుటీ కార్యదర్శి శ్రీవాత్సు ఏ. లాలుగారిట్లు చెప్పిరి:—

తీర్మానమందలి సలహాలో నిమిడియున్న సిద్ధాంతములెడల నాకు సంపూర్ణమగు సానుభూతి కలదు. కాని, హిందూధర్మశాస్త్రమును సమగ్రముగా క్రోడీకరింపవలసినచో చాలాకాలమగుపట్టును. చాలామంది కష్టపడి పనిచేయవలసియుందురు. తీర్మానమునందలి సలహా ననుసరించి వెంటనే చర్యగైకొనవలెనా యను విషయమును నిర్ణయించుటకు ముందుగా యుద్ధసమయములో నింతకాలము, ఇంతకష్టము ఈ విషయమునకు వినియోగింపదగునా యని ప్రభుత్వమువారాలోచింపవలసియుందురు. ఇందు విషయమై నిర్ణయము గావించునప్పుడు ప్రభుత్వమువారు సభవారి చైతన్యిని తగురీతిగా పరిగణింతురు. ప్రభుత్వనిర్ణయము లెట్లుండునో యిప్పుడు నేను చెప్పజాలను. కాని ప్రతిపాదకుడు కోరినవిధమున ఆచరింప వీలగునని ఆశించుచున్నాను. ఈ పరిస్థితులలో ప్రతిపాదకుడు తీర్మానము నుపసంహరించుకొనునని నమ్ముచున్నాను కాని తీర్మానమును వోటుకు దెచ్చుచో ప్రభుత్వమువారు తటస్థముగా నుందురు.

ప్రభుత్వవైఖరి యెందుకుమారవది?

పండిత కుంజ్రూగారిట్లు చెప్పిరి.

క్రమక్రమముగా హిందూధర్మశాస్త్రమును క్రోడీకరించువిధానమునకు ప్రభుత్వమువారు కట్టుబడియున్నట్లు వీలునామా వ్రాయకుండా చనిపోయిన హిందువుల వారసత్వపుబిల్లు ఉపోద్ఘాతమువలన స్పష్టమగుచున్నది. ప్రభుత్వమువా రిప్పటి పొసగిన ప్రశ్నోత్తరమువల్ల ఈ వైఖరి మారినట్లగపడుచున్నది. ఈ తీర్మానముపై ప్రభుత్వమువారు తటస్థముగా నున్నారు. ఇదివల్ల త్వరలోనే వారు వీలునామా వ్రాయకుండ చనిపోవు హిందువుల వారసత్వ బిల్లును పరిశీలించుచున్నది. మా తీర్మాన శాఖాసభ్యుడు యిందువిషయమై శాసనసభలో నుపన్యసించి తరువాత ప్రభుత్వవైఖరి యెందుకు మారినది? హిందువుల అభిప్రాయములను నిర్లక్ష్యభావముతో జూడ నిష్పుడు ప్రభుత్వమువా రెందుకు కోరుచున్నారు? ప్రభుత్వవర్గపు ఉద్దేశ్యములు క్రమక్రమముగా మారి అభివృద్ధి నిరోధకములైనవా? లేక ఒక్క న్యాయశాఖ వైఖరిమాత్రము మారెనా? ఇట్టి ముఖ్యవిషయములపై మమ ఉద్దేశ్యములను, దృక్పథమును మార్చు

(4..వ పేజి చూడుడు)

ఇండియాలో క్షామ పరిస్థితులు

కామన్సులో ఎమెరీ ప్రకటన

వెస్టుమినిష్టరు, ఆగస్టు 5:— నేడు కామన్సుసభలో మేయరు లైగాన్సుగారు కన్సర్వేటివు సభ్యుడిట్లు సూచించెను.

ఇండియాలో నేడు వస్తువులధరలు చాలా విపరీతంగా పెరిగినవి. అందువల్ల అక్కడ ఉన్న పెద్దసేవలకు ఖర్చు చాలా హెచ్చుకాగలదు. కనుక ధరలు కంట్రోలు రేమనింగు అమలు పరచాలి.

అందుకు ఇండియా కార్యదర్శియగు అమెరీగారిట్లు చెప్పిరి.

దేశమంతటను జీవితావసరములైన యావత్తువస్తుసామగ్రులకును ధరలకంట్రోలు చేసి రేమనింగు అమలుపరచుట సులభమైన పనికాదు.

గాడ్ఫ్రేనికోల్సను గారు:— భారతదేశంలో వస్తుసామగ్రుల సప్లయిగురీతి ఏర్పడిన క్షామపరిస్థితులను తొలగించుటకు ఏమి చేయుచున్నారు. బెంగాలురాష్ట్రంలో గ్రామాలనుంచివచ్చిన ప్రజలు కలకత్తాలోని చెత్తకుప్పలుగా పడి ఉండే కాచేజీలు తిని జీవించుచున్న సంగతి అమెరీగారికి తెలియునా?

అమెరీగారు:— బెంగాలు రాష్ట్రంలో స్వతంత్ర పరిపాలనాబాధ్యత వహించి మంత్రివర్గం ఉన్నది. కాబట్టి ఆ రాష్ట్ర పరిస్థితులు వారికి సంబంధించినవై యున్నవి.

సర్ పెర్సీహారిస్ గారు:— ప్రయివేటు ఆహారములు వస్తుసామగ్రుల ధరలను పెంచి విపరీత లాభములను పొందుచుండుట వల్ల వస్తువుల గిరాకీ ఇండియాలో ఎక్కువగ నున్నది కాదా?

అమెరీగారు:— అవును. ఆ మాట నిజమే. ఆ విషయమే సాధించడానికి అలవి కాని స్వవ్యవహారంగా ఉంది.

ఇండియాలో కొందరు జనులు సాధారణముగా చూచిందిన ప్రకారముగా ఒక క్రొత్తరకపు గడ్డితిని జీవించుచున్న దుస్థితిలో నున్నారనే విషయము నాకు తెలియదు.

క్షుద్బాధవల్ల మరణాలు - అడ్జర్నమెంటు తీర్మానం

న్యూఢిల్లీ, ఆగస్టు 6:— బంగరాష్ట్రంలో క్షుద్బాధవల్ల మరణాలు సంభవించుచున్నవా ఆ విషయమై ప్రభుత్వమువారు తను విచారణచేసి చర్య తీసికొనకుండుటను గురించి చర్చింప నేటి దినం భారతశాసనసభలో కె. సి. నియోగిగారు ఒక అడ్జర్నమెంటు తీర్మానమును ప్రతిపాదించిరి.

ప్రభుత్వమువారు తగు విచారణ సలుపుటలేదని చెప్పుటకు ఆధారమున్నదా అని అధ్యక్షుడు ప్రశ్నించెను.

అసెంబ్లీలో ఈ విషయమై జరిగిన ప్రశ్నోత్తరములబట్టి ఇండియా ప్రభుత్వమువారి విషయమై అధికముగ శ్రద్ధవహించుట లేదని స్పష్టమగుచున్నదనియు, ఇది బెంగాలు ప్రభుత్వపు బాధ్యతగా కేంద్రప్రభుత్వంవారు పరిగణించు చున్నారనియు నియోగిగారు చెప్పిరి.

ఆహారశాఖ సభ్యుడు సర్. అజీజుల్ హకుగారు ఈ ఆరోపణను ఆక్షేపించుచు ఇండియా ప్రభుత్వము వారీ విషయమై తగుశ్రద్ధ వహించి పనిచేయుచున్నారనిరి.

ప్రభుత్వసభ్యుని సమాధానమిన్నమిన్నుటకు ఈ అడ్జర్నమెంటు తీర్మానం క్రమవిరుద్ధముగ నున్నదని అధ్యక్షుడు నిర్ణయించెను.

ఈ విషయమై విచారణలు జరుగుచున్నదని ప్రభుత్వసభ్యుడు చెప్పుమాటను ప్రమాణంగ గైకొనుట ఉచితమాయెనియు, ఈ విషయమై సమగ్రమగు చర్య అవసరమని అధ్యక్షుని అభిప్రాయమా యనియు నియోగిగారు ప్రశ్నించిరి.

బెంగాలులో ఆహార సమస్య గురించి పలువురు సభ్యులకు గల ఆందోళన తనకు తెలుసుననియు కాని రాబోవు వారము ఆహార సమస్యపై సమగ్రమగు చర్చ జరిగే సభలో జరుగనున్న దనియు అధ్యక్షుడు ప్రత్యుత్తర మొసగెను.

రుక్మిణి లక్ష్మీపతికి కామరాజనాడరు వ్రాసిన లేఖ

అమరావతి జిల్లా జైలులో నిర్బంధము నందున్న తమిళనాడు కాంగ్రెసు సంఘం అధ్యక్షులు కామరాజు నాడరుగారు ఏప్రిలు 6 వ తేదీన శ్రీమతి రుక్మిణి లక్ష్మీపతిగారికొక లేఖ వ్రాసిరనియు, అందు సత్యమూర్తిగారి మరణంవల్ల అసెంబ్లీలో ఏర్పడిన ఖాళీకి ఒక కాంగ్రెసు అభ్యర్థిని పోటీకి నిలవబెట్టు వారు ఆమెకు అధికారమొసగిరనియు మే 11 వ తేదీ హిందుపత్రికలో ఒక వార్త ప్రకటింపబడెను. ఈ వార్తను ఆధారముగ గైకొని నేటిదినం అసెంబ్లీసభలో పత్తిరు ఎస్సరు సేట్ గారు ఒక ప్రశ్న వడిగిరి. కొరాసృపాలలో నిర్బంధమునందున్న కాంగ్రెసు వారు కాంగ్రెసుప్రచారకు తదితర వ్యవహారాలు సాగించుటకు జైలులనుండియే పలుపలనున్నవారికి ఉత్తరములను పంపుటకు వీర్యములిచ్చుట ప్రభుత్వవిధానమాయని ప్రశ్నించిరి.

ప్రభుత్వసభ్యుడు ప్రతికూలముగ ప్రశ్నోత్తరమివ్వ కామరాజు నాడారుగారికి రుక్మిణి లక్ష్మీపతిగారికి ప్రత్యుత్తరములు ఏవిధంగ జరిగినవని ఎస్కిరు సేటుగారు ప్రశ్నించిరి.

ఈవిషయమై తనకేమియు తెలియదని హోంమెంబరు చెప్పెను.

ఈ విషయమై మరియొక ప్రశ్నకు ప్రత్యుత్తర మిచ్చుచు ఇట్లు చెప్పిరి:—

ఒక సెక్యూరిటీ ఖైదీ కామరాజ నాడారుగారి పక్షమున సత్యమూర్తిగారి పతికో మరి ఎవరికో ఒక లేఖ వ్రాసెను. అసెంబ్లీలో సత్యమూర్తిగారి స్థానమునకు లేని అభ్యర్థిని నియమించ వలెనను సూచన ఆ లేఖలో యుండెను. ఈ సూచనలో రాజకీయ ప్రాముఖ్యం లేనందువల్ల ఈ మాటలు చెప్పారు చేయబడలేదు. బహుశః శ్రీమతి రుక్మిణి లక్ష్మీపతిగారి ప్రకటనకు ఈ లేఖ ఆధారమై యుండవచ్చును.

చీకటికొట్లలో నిర్బంధము

స్టేట్ కౌన్సిలులో ప్రశ్నోత్తరములు

న్యూఢిల్లీ, ఆగస్టు 5:— ఢిల్లీ రెడ్ ఫోర్టులో ఖైదీలను నిర్బంధించిన విషయమై స్టేట్ కౌన్సిలులో నేడు ప్రస్తావన జరిగెను. రాజాయువరాజ దత్తాసింగుగారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు హోం సెక్రటరీ కౌన్రాన్ స్మిత్ గారిట్లు చెప్పిరి:—

ఢిల్లీ రెడ్ ఫోర్టునందు భూగర్భమునన్న కొట్లు యిటీవల ఉపయోగింపబడుటలేదు. కాని రెండుమూడురోజులనుండియు యిద్దరు వానిలో నిర్బంధింపబడినట్లు తెలిసినది. వీరిలో నొకడు ఆగస్టు 2 తేదీన పార్లమెంటు స్ట్రీటులో అరెస్టయినవాడు. అతని వద్ద రెండు రివాల్వరులు దొరికెను. అతడు పోలీసు కనిస్టేబిలు పైతుపాకి కాల్చి యుండెను. రెండవవాడు మరియొక రాష్ట్రీయ ప్రభుత్వ ఉత్తరవుల ననుసరించి ఆగస్టు 4 తేదీన అరెస్టయిన సెక్యూరిటీ ఖైదీ. ప్రశ్నించు నిమిత్తమై వీరిని తాత్కాలికముగా ఈ కొట్లలోనుంచిరి. సాధారణ చెరసాలలయందలి కొట్లన్నియు భర్తీగానున్నవి. ఈ భూగర్భ కొట్లు 1941 సం॥ లో నిర్మింపబడెను. ఈ కొట్ల నేలమట్టము భూమికి 16 అడుగులు క్రిందుగా నున్నది. కాని ఈ కొట్లయెదుట 23 అడుగుల వెడల్పుగల బహిరంగ ప్రదేశమున్నది. ఈ కొట్లలోనికి సూర్యకాంతి ప్రసరింపకపోవుటచే నవి చీకటిగానుండును. కాని అవి పెద్దవిగాను, ఆరోగ్యకరముగానున్నవి. ప్రశ్నలు వేయుటకు కొద్దికాలము ఖైదీలనుంచుటకవి తగియున్నవి. ప్రశ్నలువేసి సంగతులు కనుగొను ఉద్దేశ్యముతోనే వీరచ్చట నుంచబడిరి.

ఈ నిర్బంధానికి కారణమేమి?

పండిత కుంజ్రూ: వీరిక్కడ యెంతకాలముంచదలచుచున్నారు?

హోంసెక్రటరీ: ప్రశ్నించు నిమిత్తమై కొద్దికాలము మాత్రమే వీరిచ్చట యుంచదగని చెప్పియుంటిని ఈ కొట్లలో ఖైదీలుంచదగిన కాలపరిమితిని చీఫ్ కమిషనరు స్వయముగా నిర్ణయించెను.

సప్రూ: ప్రశ్నించునప్పుడు వారి నీ కొట్లలోనుంచవలసిన అవసరమేమి? సాధారణకొట్లలో నెందుకుంచరాదు. ఈ కొట్లలో ఖైదీలపట్ల ఆక్షేపణీయమగు పద్ధతుల నుపయోగించు నుద్దేశ్యమున్నదా?

హోంసెక్రటరీ: ఇట్టి ఉద్దేశ్యములేదు.

పండితకుంజ్రూ: ప్రశ్నింపబడుచున్న ఖైదీలను ఈ కొట్లలో నుంచుటకు చీఫ్ కమిషనరు నిర్ణయించు కాలపరిమితియెంతి?

జబాబు: చీఫ్ కమిషనరు అనుమతి పొందకుండ ఒక నెలకంటె యెక్కువకాలము వ్యక్తిని ఈ కొట్లలో నుంచవీలు లేదు. ఎట్టి సందర్భములోను రెండుమాసములకు పైగా నెవ్వరినీ నుంచ వీలు లేదు.

కుంజ్రూ:- మరియొక చోట, ఇంతకంటె ఆరోగ్యముగా నుండు తావులలో వీరినుంచ వీలులేదా?

హోంసెక్రటరీ:- ఈ కొట్లు అనారోగ్యకరములైనవని నేనన్నటికి అంగీకరింపజాలను.

హుస్సేన్ ఇమాం:- ఈ కొట్లు ఒక్క రాజకీయఖైదీలకు మాత్రమేనా లేక అందఖైదీలకు ఉపయోగింపబడుచున్నవా?

హోంసెక్రటరీ:- రెండు రివాల్వర్లు కలిగుండి, పోలీసులపై తుపాకిఖాళీనవ్వాడి గౌరవనీయసభ్యుడు రాజకీయఖైదీ యని పిలుచునని తెలపను. దుస్తుడని చెనందును.

బెంగాలులో రాజకీయఖైదీలకు ప్రత్యేక జెయిళ్లు

కలకత్తా, ఆగస్టు 5:— రాజకీయ ఖైదీలను సాధారణ నేరస్థులగల ఖైదీలతో గాక ప్రత్యేకముగా వేరే జెయిళ్లలో నుంచుటకు బెంగాలుప్రభుత్వ మేర్పాటు గానిస్తున్న దని స్టేట్సుమన్ పత్రికకు యీవాళ ఒకవార్త ప్రకటించెను. ఈ స్కీము యీ సంకల్పరం ముగిసేలోగా అమలులోనికి తాగలదని ఎంచబడుచున్నది.

ప్రభుత్వసభ్యుడు ప్రతికూలముగ ప్రశ్నోత్తరమివ్వ కామరాజు నాడారుగారికి రుక్మిణి లక్ష్మీపతిగారికి ప్రశ్నోత్తరములు ఏవిధంగ జరిగినవని ఎస్కిరు సేటుగారు ప్రశ్నించిరి.

ఈవిషయమై తనకేమియు తెలియదని హోంమెంబరు చెప్పెను.

ఈ విషయమై మరియొక ప్రశ్నకు ప్రత్యుత్తర మిచ్చుచు ఇట్లు చెప్పిరి:—

ఒక సెక్యూరిటీ ఖైదీ కామరాజ నాడారుగారి పక్షమున సత్యమూర్తిగారి పతికో మరి ఎవరికో ఒక లేఖ వ్రాసెను. అసెంబ్లీలో సత్యమూర్తిగారి స్థానమునకు లేని అభ్యర్థిని నియమించ వలెనను సూచన ఆ లేఖలో యుండెను. ఈ సూచనలో రాజకీయ ప్రాముఖ్యం లేనందువల్ల ఈ మాటలు చెప్పారు చేయబడలేదు. బహుశః శ్రీమతి రుక్మిణి లక్ష్మీపతిగారి ప్రకటనకు ఈ లేఖ ఆధారమై యుండవచ్చును.

టపా విమానం ధ్వంసమైనది

పూనావద్ద విషాదసంఘటనం

బొంబాయి, ఆగస్టు 6:— కరాచీనుండి కరాచికి టపా తీసికొనిపోవుచున్న విమానం 4 వ తేదీన పూనానుండి బయలుదేరెను గాని బొంబాయి చేరలేదని తాతా సన్సువారు ఒక ప్రకటన గావించుచున్నారు. పడమటి కనుమలకద్దనున్న లోనవల అను నగరమునకు ఉత్తరంగ వున్న పంబోలియ గ్రామసంద్ర ఈ విమానం క్రిందికిపడి ధ్వంసమైనది. విమానంలో ప్రయాణముచేయుచున్న ఇరువురు వైమానికులు ఖాధికారులు బొంబాయి గవర్నరుగారి యస్. యస్. టయబుగారు మహారాష్ట్రకారి, పైలటు, రేడియోఆఫీసరు మొత్తం 6 మంది మరణించిరి.

ఈ ప్రమాదానికి కారణము లింకను తెలియలేదు. దర్యాప్తు జరుగుచున్నది.

క్షామనిధి

ఆంధ్రపత్రికా కార్యాలయానికి వచ్చిన విరాళాల వివరం

మద్రాసు, ఆగస్టు 6:—

నేడు అందిన మొత్తములు

గుంటూరుజిల్లా కావూరుగ్రామం వసూళ్లు శ్రీ కుమ్మల కృష్ణయ్యగారి ద్వారా	రు. 58-0-0
కృష్ణాజిల్లా పుయ్యూరు నుండి క్షామనివారణ సహాయనిధి కార్యదర్శి పంపిన మొత్తం పుయ్యూరు వసూళ్లు	రు. 145-6-0
గోపువానిపాలెం వసూళ్లు	రు. 34-10-0
	రు. 180-0-2
భీమవరం తాలూకా యండగండి గ్రామయువజనసంఘం అధ్యక్షుని ద్వారా	రు. 116-0-0
ప. గో. జిల్లా లెక్కరు కార్యాలయోద్యోగుల వసూళ్లు శ్రీ. ఎం. కనకరాజుగారి ద్వారా	రు. 64-2-0
రామచంద్రాపురం తాలూకా వేగాయమ్మచేట గ్రామం వసూళ్లు శ్రీ సి. భీమశంకర శాస్త్రిగారి ద్వారా	రు. 50-0-0
ప. గో. జిల్లా పాలకూరి వాస్తవ్యులు శ్రీ యూర్ల బండి రంగనాయకులుద్వారా.	రు. 49-0-0
ప. గో. జిల్లా నిడుమర్రు గ్రామం వసూళ్లు శ్రీ యన్. సత్యనారాయణగారి ద్వారా.	రు. 22-0-0
భీమవరం తాలూకా వసూళ్లు (లోగడ పంపిన రు 750 లేక) నేను అందినది శ్రీ దంతులూరి మహారాజుగారి ద్వారా.	రు. 550-

స్త్రీలు పురుషులను ఎట్లు వశ పర్చుకొందురు

పురుషులు తమతోటివారి ఆదరణ ఎట్లు బడయగలరు

మీ కాలేయమునుంచి ప్రేగులలోనికి అనుదినము రెండుపింట్ల పైత్యరసము స్రవించునిచో, మీరు తినిన ఆహారము మీ ప్రేగులలో కుళ్లిపోవును. ఇది మీ శరీరమునంతను చెరచును. మీ నాలిక, చర్మము పచ్చ పడును, మొటిమలు లేచును. కాంతివిహీనమైన కళ్లు. శ్వాస వాసనవేయును, రుచి తప్పును, అపానవాయువు ఉద్భవించును, తలతిరుగుడు, తలనొప్పి మొదలగునవి ప్రాప్తించును. మీరు చూచుట కసహ్యముగాను, దుర్వాసన వేయుచు, దీర్ఘలోచనాతత్పరులగుదురు. ప్రతివారు మీ పద్దనుంచి వెళ్లిపోదలంతురు.

విరేచనకారులు పనిచేయవు. యేలన అవి ప్రేగులకొసలను మాత్రము కదల్చును. అది మీలో కుళ్లిన కల్మషమును పోగొట్టదు.

పైత్యరసముయొక్క ప్రవాహమే యీ కుళ్లిన కల్మషమును పోగొట్టును. ఈ పైత్యరసమును ఎక్కువగా స్రవింపజేయు హానిరహితమైన మూలికల ఔషధమే కార్టర్సు లిటిల్ లివర్ పిల్సు. కార్టర్సులో దసభస్మము లేదు. హానిరహితమయిన మూలికలసారమే గలదు. మీరు మీ అందమును తిరిగి సంపాదించుకొనవలెనన్న కార్టర్సు లిటిల్ లివర్ పిల్సును, నేటినుంచి ఆ విధానము ననుసరించి సేవించుడు. CARTER 40 M

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు)వారి

కుష్టు - సుఖ - చర్మ బొల్లి -

ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవమున్నదగుటచే, ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్స కనిపెట్టి, వేనకు వేల రోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.

వివరములకు:— రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (పశ్చిమ) తణుకు, తూ॥గో॥



కత్తిపోట్లవలె నొప్పులు

ఏపని చేయుటకును అశక్తతను కలిగించి రాత్రిళ్లు నిద్రపట్టనీయక బాధించి కత్తిపోట్లవలె బాధను కలిగించు ఆ నొప్పులకు లిటిల్సు ఓరియంటల్ బామును వాడినంతనే మాయమగును.

తలనొప్పి, నడుమునొప్పి, చెవిపోటు, పండ్లపోటు, కీళ్లనొప్పులు మొదలైనవి, యీ దివ్యౌషధముతో నివారణ కాగలవు. ఈ ఔషధము అద్వితీయమైనది. ఒకమారు రుపయోగించిన ఎల్లకాలము ఉపయోగించుట కుత్సహించెదరు. No. 1

లిటిల్స్ ఓరియంటల్ బామ్

క్రొత్త జీవితము

అతిమూత్రవ్యాధుల నుండి విముక్తి

అతిమూత్రవ్యాధిని పోగొట్టు యీ క్రొత్త నిధానమువల్ల సంవత్సరములకొలదిగా అనుభవించిన బాధను మర్చిపోదురు. డయాబెలిన్ 20 వశతాబ్దపుగొప్ప పరిశోధన. అది సుప్రసిద్ధవైద్యులచేసి పరీక్షచేయబడినది. తారతమ్యగురుత్వము (Specific-Gravity) సమపరచి, ఇంజక్షనులు, పథ్యము, ఉపవాసము మొదలైనవి అవసరములేకుండ చక్కెరను తగ్గించును.

అన్నిచోట్లను మరియు కెమిస్టులవద్ద దొరకును.

DIAMELIN FOR DIABETES

లోకల్ డిస్ట్రిబ్యూటర్లు: అప్పా అండ్ కో, యెస్ప్లనేడ్, మద్రాసు.

అనేక విమర్శనములుగల ఉచిత క్యాటలాగునకు డయాబెలినుకు, పోస్టుబాక్సు నెం. 55, దిల్లీకి వ్రాసుకొనుడు.

"లివరైట్స్"

పిల్లల కడుపులో బల్లవ్యాధికి

రాయలసీమ ఖామనివారణ

ప్రభుత్వంవారి ఏర్పాటులు

అడ్వయిజరు హుండ్‌గారు తెల్పినవిషయములు

(మా విలేఖరులవద్దనుండి)

మచిలీపట్టణం, ఆగస్టు 5:—

బెజవాడలో మొన్న జరిగిన కలెక్టరుల సభలో డెల్టాజిల్లాలకు కావలసిన దానికంటె హెచ్చుగా వున్న ధాన్యమును మాత్రమే యితరజిల్లాలకు పంపవలసిందని యీ జిల్లాల కలక్టరు హుడుగారితో గట్టిగా నొక్కి చెప్పారని తెలిసింది.

రాయలసీమలో కరువు

హుండ్‌గారి సానుభూతి

హుడుగారు బెజవాడనుంచి నిన్న పుదయం మచిలీపట్నం వచ్చారు. నిన్నసాయంకాలమే స్పెషలు సాలూను (బ్రేయిను)లో వీరు మళ్లీ వెళ్లిపోయారు. బెజవాడలో జరిగిన కలెక్టరుల సమావేశంగూర్చి మా ప్రతినిధి వీరితో సంభాషింపగ యీలాగు చెప్పారు. డెల్టాజిల్లాల ప్రజలకు పరిపూర్ణంగా మిగులిన ధాన్యమును బియ్యమును మాత్రమే యితర జిల్లాలకు పంపుతాము. రాయలసీమలో కరువు గురించి ప్రభుత్వంవారి కధికమైన ఆందోళనము కలిగింది. బియ్యం జొన్న మొదలైన ఆహారధాన్యాలు యెక్కడ దొరికినా సరే వాటిని విస్తారంగా కొని రాయలసీమలో కరువుపట్టిన జిల్లాలకు పంపడానికి ప్రభుత్వమువారు యేర్పాట్లను చేస్తున్నారు. రాయలసీమలోని జిల్లాలలో ప్రభుత్వమువా రేర్పరచిన కరువుకేంద్రాలలో రెండు లక్షల మంది ప్రజలు పనిచేస్తున్నారు. వీరి కందరికిన్నీ ప్రభుత్వమువారే తిండిపెట్టవలెను. ఇది మిక్కిలి గొప్ప సమస్య.

తుంగభద్ర ప్రాజెక్టు

తుంగభద్ర ప్రాజెక్టును పూర్తి చేయడమును గురించి ప్రభుత్వమువారిప్పుడు అత్యధికమైన శ్రద్ధతో ఆలోచిస్తూనే వున్నారు. దీనిని గురించి పదేళ్లనుంచి నైజాంప్రభుత్వంవారికిన్నీ మదరాసు ప్రభుత్వంవారికిన్నీ వాయిదాలు జరుగుతున్నాయి గాని యిప్పటికిన్నీ ఈనదినీటిపంపకమును గురించి సమానం కుదరనేలేదు. ఇప్పుడు యిండియా ప్రభుత్వంద్వారా నైజాం ప్రభుత్వమువకు పత్తిడిని కలిగించడానికి మదరాసు ప్రభుత్వంవారు గట్టి ప్రయత్నము కిస్తున్నారు. అందువల్ల త్వరలోనే యీ సమస్య పరిష్కారం కావచ్చును.

ధాన్యమును బియ్యమును దొరలేనంతవాగినే ధరకు కొంటాలో ఆ ధరకే ప్రజలకు అమ్మడానికి వర్తకులకు అవకాశమును కలుగజేసే నిమిత్తము బియ్యమును ధాన్యమును న్యాయమైన ధరకు కొనుటకును స్వాధీనపరుచుకొనుటకున్ను ప్రభుత్వంవారు జిల్లాకలక్టరులకు అధికారం యిచ్చారు. దీనివల్ల ధరలు తగ్గగలవు

హుడుగారు నిన్నరాత్రి మదరాసు మయిలులో మదరాసుకు వెళ్లారు.

బెజవాడలో అడ్వైజరు హుండ్‌గారు

ఉత్తరజిల్లాల కలెక్టరులతో సంప్రదింపులు

బెజవాడ, ఆగస్టు 3:—

మద్రాసుప్రభుత్వ అడ్వయిజరు హుండ్‌గారి అధ్యక్షతను బెజవాడ సబుకలెక్టరుగారి ఆఫీసునందు వార్తరన్ పర్కార్సు జిల్లాకలెక్టర్లసభ జరిగెను. సభికు విశాఖపట్నంకలెక్టరు వెన్నిట్ ఐ. సి. యస్. గారున్ను, ఈస్టుగోదావరి కలెక్టరు రావు బహాదూరు యస్. రాఘవేంద్రరావుగారున్ను, వెస్టుగోదావరి కలెక్టరు రావుబహదూర్ టి. యస్. రాజమన్నారుగారున్ను, కృష్ణాజిల్లాకలెక్టరు రావుబహదూరు మహంతిగారున్ను, గుంటూరు కలెక్టరు పున్నయ్య ఐ. సి. యస్. గార్లున్ను విచ్చేసిరి. ఉత్తర సర్కార్లు జిల్లాల ఆహారసమస్యను గురించి చర్చించిరని తెలియుచున్నది.

సింహపురి సంపాదకునకు జామీను నిరాకరణ

నెల్లూరు, ఆగస్టు 3:—

పోయినవారంలో మద్రాసు గవర్నరుగారు నెల్లూరుకువచ్చు సందర్భములలో 'సింహపురి' ఎడిటరు పాటూరు సుబ్బరామయ్యగారి అచ్చు ఆఫీసును పోలీసువారు సోదాచేసి కొన్ని నిషిద్ధపు కరపత్రములు స్వాధీనపరచుకొనినారని సదరు సుబ్బరామయ్యగారి రెండవ కొమార్డు పరమరామమూర్తిని అరెస్టుచేసి రిమాండులోవుంచి యుండిరి. వీరిని జామీనుమీద విడుదలచేయవలసినదిగా పిటిషన్ పెట్టగా నెల్లూరు సబ్‌డివిజనలు మేజస్ట్రేటువారు సదరు పిటిషన్ త్రోసివేసినారు.

రాయలసీమలో ఆంధ్ర మహాసభ ప్రతినిధుల సంచారము

ఖామవరిస్థితులు విచారించెదరు

(మా విలేఖరులవద్దనుండి)

రాజమహేంద్రవరము, ఆగస్టు 4:—

రాయలసీమలోని కరువు పరిస్థితులను విచారించుటకును, రిలీఫ్‌కమిటీలు చేయుచున్న పనిని చూచుటకును, రాయలసీమలో సహకార నూలువడకు సంఘములను ఏర్పాటు చేయుటకును యీనెల 7 వ తేదీనుండి శ్రీయుతులగు బెజవాడ రామచంద్రారెడ్డి, వెన్నేటి సత్యనారాయణ, ఆంధ్రమహాసభ జనరలు కొర్రపాటి, నరసింహదేవర సత్యనారాయణ, ఆంధ్రమహాసభ కోశాధిపతి, చెఱుకుపల్లి నరసింహము, కోమారి లక్ష్మీపతిగార్లు రాయలసీమలో సంచారం చేయుదురు. వీరు 7 వ తేదికి బళ్లారిజిల్లా 7, 8, 9, 10 వ తేదిలలో బళ్లారిజిల్లాలో సంచారం చేయుదురు.

అనకాపల్లిలో వసూళ్లు

ఆంధ్రమహాసభ రాయలసీమ ఖామనిధి కోశాధికారి ఈ క్రింది వివరాలు తెలుపుచున్నారు:—

కోరుకొండ లింగమూర్తిగారు 150-0-0
కడిమిశెట్టి శ్రీరాములు, ఉప్పల శ్రీరామమూర్తి, తిమ్మన రెడ్డియ్యగారి నూకయ్య కంపెనీ, ఉప్పల పెదవేంకటరమణయ్య, తిమ్మనూకయ్య కంపెనీవార్లు రు 131 లు
కోరుకొండ సూర్యనారాయణ మూర్తిగారు చెక్కుద్వారా 546-0.0
పిల్లర పసూళ్లు 247-14-11
వెలగలపీఠి గాంధినేవాసంఘం 116-0-0
ఉప్పల సత్యనారాయణగారు 108-0-0
తాటికొండ వెంకటరామయ్య శ్రీధరాల సత్యనారాయణగారు చెరి 101-0-0
కొండాడ పెదవీరాస్వామిపన్సు 75 0-0

గ్రంధి నీలయ్య, గ్రంధి కృష్ణమూర్తి, గ్రంధి వీరన్న, గ్రంధి నూకరాజు, తాటికొండ సుమరాజు బృదన్సుగార్లు చెరి రూ 50 లు. గాంధీలీనువారు మళ్ళీ రామయ్యపన్సు, బిల్లపాటి పెద సూర్యనారాయణ, జనాబు హాజీ జమరూరు మహమ్మదు, దాది బోగలింగం, కొంతిల వేంకటస్వామినాయుడు, మాజేటి చిన సూర్యనారాయణ, జనాబు సుసామహమ్మదు పన్సు, చింతా సుబ్రహ్మణ్యం బల్లనమద్దుల చిన ఆచార్యులు, జనాబు ఆదంహాజీ సకూరు, ద్రాక్షారపు నూకయ్యపన్సు, ముత్తా బ్రహ్మానందం, గ్రంధి హనుమంతరావు, ఖాయిదాకట్టిన రు చెరి రు 25 లు. కొంతం జగయ్యపన్సుగారు రు 20 లు. జనాబుకరీం లతీపు గారు రు 15 లు. బాలఘాటుక్లబ్బు రు 15 లు. కొత్తూరు సీతారామయ్య బ్రదర్సు, పల్లపోతు వేంకటరావుబ్రదర్సు, జట్టు సత్యనారాయణ, గ్రంధి తమ్మయ్య, కొంతిల. ఆదినారాయణ, వంకరాల కృష్ణయ్య, బుద్ధ సోమన్నగారు కొడుకు మహాలక్ష్మి, బుద్ధ అప్పలనాయుడు, కొప్పా నూరిలింగం, డాక్టరు బి. హనుమంతరావు, జనాబు రహిమాన్ షెరీఫు, కోటూరు వోబయ్య, పొలకు సెట్టి, సత్యనారాయణ, భోగనులలడూరా, తిమ్మన రామమూర్తి, కర్నాటకపు సుబ్బారావు పన్సు, వంకరాల వేంకటరమణయ్య, జి. వి. ఎల్. నరసింహం, కామిశెట్టి వీరన్న శ్రేష్ఠి, తాటికొండ సూకయ్యశ్రేష్ఠి, కోటగారు విశ్వనాథం, పల్లపోతుల వెంకటరావు బ్రదర్సు, గ్రంధి జగన్నాథం, తాటికొండ చిన నూకయ్యశ్రేష్ఠి, శ్రీధరాల చిన నూకరాజు, గ్రంధి కృష్ణమూర్తిగార్లు చెరి 10 లు.

కార్మికుల సుమాస్తాలసంఘమువారు రు 63 లు.

పదిరూపాయలకు లోపు మొత్తాలు రు 47 లు

మొత్తం 3250-15-2
విజయనగరవాసులు 11356-7-8

మొత్తం 14607-6-5

పెండ్లిబండి కాలవలో కొట్టుకొని పోయెను

మనుష్యులకు ప్రాణనష్టము

పెదపడ్లపూడి, ఆగస్టు 3:—

2 వ తేది రాత్రి సుమారు 9 గంటల ప్రాంతమున బొంతుకెనాల్ 7 మైలు. మడికట్ట (పెదపడ్లపూడిరేవు) చాలా ఏటవాలుగా యున్నకారణమున గుంటూరుతాలూకా కాలూరుగ్రామములో పెండ్లిచేసుకొని తెనాలికి రెండెడబండిమీద ప్రయాణీకులు వెళుకూయుండగా పెదపడ్లపూడి రేవులో బండి బోల్తాపడి కాలవలో బండి, ఎడ్లు అందలి 10 మంది మనుష్యులతో సహా కొట్టుకొని పోయిరి. అందు 5 గురు జాడ కానవచ్చుట లేదు. ఒకయెద్దు ఒక మనిషిశవము కానవచ్చెను మిగతా వారిని ఇచ్చటి పల్లెకార్లు నాటల్లో పెల్లి బయటకుతీసిరి. ఇట్టి ప్రమాదములు ఇదివరలో రెండు మూడు పర్యాయములు జరిగెను. (ఒ. వి.)

నంద్యాల తాలూకా ఆహారపరిస్థితులు

బియ్యం జొన్నల సప్లయి తక్కువగావున్నది

వర్షము లేనందువల్ల పంటలకునష్టం

(మా విలేఖరుల వద్దనుండి)

నంద్యాల, ఆగస్టు 2:—

ఆహారధాన్యము అవసరమునంత దొరకక యిబట్రప్రజలు యింకను మిక్కిలి యిబ్బందిపడుచున్నారు. సర్దుకార్డులుకల్గిన వారికి లయిసెన్సుదారులగు ముస్గరి దుకాణములందు బియ్యము విక్రయింపబడుచున్నవి. ప్రతిరోజు దాదాపు 10 బస్తాల బియ్యము మునిసిపల్ ఆఫీసు ఆవరణయందు ఒక్కొక్కరికి ఒక పడిబియ్యమువంకున (రు 0-6-0 పడిప్రకారము) విక్రయింపబడుచున్నవి. బియ్యము కొరకక ప్రతిరోజు కొంతమంది యిండ్లకు దిరిగి వెళ్ళవలసి వచ్చుచున్నది.

జొన్నల డిపో

జొన్నలడిపోయందు ప్రతిరోజు దాదాపు 10 బస్తాల జొన్నలు ప్రజలకు విక్రయింపబడుచున్నవి. రూపాయి 1 కి మూడు పళ్లు ప్రకారము ఒక్కొక్క మనిషికి రోజు 1 కి 0-4-0 అణాలు మొదలు 0-8-0 అణాల వరకు ఇవ్వబడుచున్నవి. అట్లు అయినను ప్రతిరోజు పలువురు జొన్నలు దొరకక డిపోచెంత ఆఖరువరకును కాచుకొనియుండి యిండ్లకు వెళ్లవలసి వచ్చుచున్నది.

ప్రతిరోజు 20 బస్తాల జొన్నలయినచో డిపోచెంత కొనుటకువచ్చు ప్రజలందరకును కొంతవరకు సరఫరా జేయజాలుననియు, రోజు 1 కి పదిబస్తాలు చాలక యుండుచున్నదనియు, ఎక్కువగా విక్రయించుటకు, జొన్నలను సరఫరా జేయజాలమని అధికార్లు అంగీకరింపకుండిరనియు, జొన్నల డిపో అధ్యక్షులవారు తెలియపర్చుచున్నారు. యీ డిపోయందుదప్ప పురమున యితర స్థలములందు జొన్నలు విక్రయింపబడుట లేదు. డిపో అధ్యక్షులగు శ్రీయుత రాజా పెద్ద సుబ్బాయుడుగారును, రెవిన్యూ అధికార్లును ప్రతిరోజు డిపోచెంత సుమీరూను ప్రజాయాకను సర్దిపరిశీలించుచున్నారు.

కిరసనాయిలు

స్థానిక లయిసెన్సు వ్యాపారులు కిరసనాయిలును యితరత్రా ఎక్కువధరలకు అమ్ముకొను నవకాశములేకుండా, ప్రతిరోజు దాదాపు 70 గ్యాలనుల కిరసనాయిలు ప్రజలకు చిల్లరగా మునిసిపల్ ఆఫీసు ఆవరణయందు విక్రయించునట్లుగా అధికార్లు ఏర్పాట్లు జేయుచున్నారు. మనిషి 1 కి ప్రతిరోజు పావుసీసా మొదలు అర్ధసీసా వరకును ప్రస్తుతమున విక్రయింపబడుచున్నది. ఇట్టి ఏర్పాటు మూలమున కిరసనాయిల్ కొరత పురమున చాలావరకు తగ్గినది. మునిసిపల్ ఆఫీసు ఆవరణమందు విక్రయించబడుచున్న బియ్యము, కిరసనాయిల్ ఏర్పాట్లవిషయమున స్థానిక మునిసిపల్‌కమీషనరగు శ్రీ టి. సి. బి. వెంకట్రావుగారు పునిత శ్రద్ధకలిగి, ప్రజాసహాయకులుగా యుండునట్లు కృషిజేసి పరిశీలించుచున్నారు.

శనివారంరోజున దాదాపు 200 గ్యాలనుల కిరసనాయిలు గవర్నమెంటు నౌకర్లకు ఒక్కొక్కరికి గ్యాలను, రెండు గ్యాలనుల చొప్పున తహశీల్‌దారుగారి అనుమతిని విక్రయింపబడెను.

పంటల స్థితి

నంద్యాల సబ్‌డివిజనునందు (నంద్యాల, శిరువెళ్ల, బోయిలకుంట్లతాలూకా) వర్షములు లేనందున మొలకలెత్తిన పైర్లు కొద్ద వేరుపెనగ వాడుపట్టి ఎండిపోవుచున్నవి. ఎనిమిది పదిరోజులలోపున మంచివర్షములు పడనిచో మొలచిన పైర్లన్నియును ఎండిపోవునియు, గత రెండు సంవత్సరములనుండి వర్షాభావము ఖామపరిస్థితులకు గురియైన ప్రజలు, యీ సంవత్సరమున గూడ వర్షాభావముచే పంటలు పండనిచో దుర్భిక్ష పరిస్థితులకు లోను గావలసివచ్చునని మిక్కిలి అలజడిజెంది యుంటున్నారు. జొన్నపైరు యింకను విత్తనము వేయలేదు.

బెజవాడ గ్రైను డిపోల కమిటీ

బెజవాడ, ఆగస్టు 3:—

బెజవాడలో చీఫ్ గ్రైను డిపోలకమిటీ మీటింగు తాలూకా కచ్చేరియందు సబుకలెక్టరుగారి అధ్యక్షతనుజరిగి అందు జమాఖర్చులు అంగీకరించబడెను. ఈ డిపోలలో రోజుకి సుమారు ఆరువందల బస్తాలబియ్యం అమ్మబడుచున్నవి. దీనికి రోజుకిలోలు ఏడువందలవరకు కలుపుచున్నది. ఈ లోటు భర్తీకి కరువుపన్ను వసూలుచేసి అందుకుండి పెట్టబడుచున్నది.

హిందూపురములో కిరసనాయిలుకు ప్రజల అగచాట్లు

హిందూపురము, ఆగస్టు 4:—

ప్రస్తుతము ఈ పురములో కిరసనాయిలుకు చాలా క్లిష్టపరిస్థితి ఏర్పడినది. ప్రతిదినము సాయంత్రము కొంతసేపు మాత్రము స్థానిక తాలూకాఫీసువద్ద ఒక్కచోటనే విక్రయింపబడుచున్నది. అదియు ఒక్కొక్కరికి 1 సేరు ½ సేరు మాత్రము ఇస్తున్నారు. ఈ పురములో ప్రస్తుతి జనాభా 20 వేలకు పైబడినది. అదిగాక కిరసనాయిలుకొరకు ఈ తాలూకాలోని పల్లెగ్రామములనుండి ప్రజలువస్తున్నారు. ఇట్టిపరిస్థితులలో ఈ ఒక్కచోటనే ఏకొద్దినేపో విక్రయించడమువలన పురప్రజలకే సరిగా దొరకడములేదు.

ఎల్. ఐ. ఎం. కాన్ఫరెన్సు ఏలూరు సమావేశ వివరాలు

ఏలూరు, ఆగస్టు 4:—

12 వ ఎల్. ఐ. ఎం. కాన్ఫరెన్సు ఏలూరు హిందూ యువజనసంఘహాలులో ఈ నెల 7, 8 తేదీలలో జరుగును. మహాసభ శాస్త్రీయశాఖ ఇండియన్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాలు కాప్టెన్ జి. శ్రీనివాసమూర్తిగారి అధ్యక్షతను, సాధారణశాఖ శ్రీ డా॥ వి. వి. సుబ్బారావుగారి అధ్యక్షతను జరుగును. ప్రిన్సిపాలు శ్రీ డా॥ పి. వి. కృష్ణారావుగారు మహాసభను ప్రారంభింతురు. మహాసభసందర్భమున ఔషధ, ఓషధీ ప్రదర్శనమూడ ఏర్పాటు చేయబడినది. మహాసభ ఏర్పాటులన్నియూ గావించుటకు స్థానికముగా, శ్రీ రావుసాహెబు దామరాజు వెంకట్రావు పంతులుగారధ్యక్షులుగను, శ్రీ పె. వెంకటాచారి ప్రధాన కార్యదర్శిగను, శ్రీ డా॥ మాలే కృష్ణరావుగారు సహాయకార్యదర్శిగనూ ఆహ్వానసంఘము ఏర్పడినది.

మదరాసు రేడియో

(7-8-1943 శనివారం)

మదరాసు 1. 211 మీటర్లు. ఉ. 7-30 స్వాగతం. 7-40 కార్డులు. 8-30 నుండి 9-0 టి. ఏ. సంబంధమూర్తి ఆచారియార్ గోష్టి.

మ. 1-0 పిల్లలకై తమిళమున ప్రసారం. 1-40 కార్డులు. 2-5 ఫిడేలు. 2-10 టి.ఏ. సంబంధమూర్తి ఆచారియార్ గోష్టి. 2-30 ఏ. ఐ. ఆర్. వాద్యసంగీతం. 3-0 నుండి 3-30 కార్డులు.

సా. 4-30 పిల్లలకై ఆంగ్లములో ప్రసారం. 5-0 ఆంగ్ల కార్డులు. 5-30 వి. యస్. గోవిందన్. 6-15 కార్డులు. 7-0 వి. ఎస్. సోమసుందరం (మురళి) 7-45 యు. యస్ సుబ్బులక్ష్మి. 9-45 ఆంగ్లమున ప్రసంగం 10-0 నుండి 10-30 యూరోపియనుసంగీతం

(48.78; మీ.) ఉ. 7-45 తెలుగులో వార్తలు. 7-50 కార్డులు. 8-0 నుండి 9-0 మదరాసు 1 లో వలె.

మ. 1-0 నుండి 2-0 మదరాసు 1 లో వలె. 2 5 తెలుగులో వార్తలు. 2-10 నుండి 2-30 మదరాసు 1 లో వలె.

(41.27 మీ.) సా. 4-30 నుండి 6-1 మదరాసు 1 లో వలె. 7-0 యుద్ధగతి (తెలుగు) 7-10 గ్రామీణులకై తెలుగులో ప్రసారం. 7-45 నుండి మదరాసు1లోవలె. 10-0 వి. యస్. సోమసుందరం (మురళి)

అరెస్టు - విడుదల

కాకినాడ, ఆగస్టు 4:—

వేలూరు జెయిలునుంచి పారిపోయి యిప్పటివరకు కొరకనటువంటి కొవపాటి పట్టాభిరామయ్యగారనుకొని కె. అప్పారావుగారిని (న్యూసెన్సులరక్కర్సు యూనియను ప్రెసిడెంటు) నిన్న రాత్రి పోలీసువారు అరెస్టుచేసి రాత్రి పోలీసుస్టేషనులోనే యుంచి యీరోజు ఉదయం వదలిపెట్టిరి. (స్వ. వి.)

శుద్ధమైన అసలు ఆయుర్వేద ఔషధములు

అధ్యక్షు - డాక్టర్ జోగేశ్‌చంద్ర ఘోష్, యం. ఏ, ఆయుర్వేదశాస్త్రి యఫ్. సి. యస్. (లండన్) యం. సి. యస్. (అమెరికా), లోగడభగల్పూర్ కాలేజీలో కెమిస్ట్రీ ప్రొఫెసరు.

శుద్ధమైన అసలు ఆయుర్వేదౌషధములు అద్భుతంగా పనిచేస్తవి. కాని అట్లాంటి ఔషధాలు తయారుచేయటానికి శుద్ధమైన ఓషధులను నిర్ణీత పాళ్లలో వాడాలి. శాస్త్రీయపద్ధతులను సరిగా అనుసరించాలి. తయారుచేసేటప్పుడు తర్ఫీదునొందిన శాస్త్రజ్ఞుల అజమాయిషీ అవసరము. అని అప్పుడే బాగా పనిచేస్తవి. బజారులో అమ్మే ఆయుర్వేదౌషధములు యీప్రకారంగా తయారుచేయకపోవటం, శోచనీయమైన విషయం. మీకు కావలసిన ఔషధాలను సాధన ఔషధాలయంలో కొంటే శుద్ధమైన ఔషధాలు మీరు బడయగల్గుతారు. సాధనయొక్క 30 సంవత్సరాల అనుభవమున్ను, ప్రపంచములో సమస్త ఆయుర్వేద ఔషధాలను చేయుటలో వారుగడించిన కీర్తి మీకు పూచీగా నుండును.

సాధన ఔషధాలయంలోనే ఔషధాలన్నీ తయారవుతవి. విఖ్యాత శాస్త్రజ్ఞుడైన డాక్టర్, జోగేస్ చంద్రఘోష్‌గారి యజమాయిషీ క్రింద శాస్త్రయుక్తంగా తయారుచేస్తారు. అందుచేతనే, వ్యాధిని నివారించటంలోను, ఆరోగ్యాన్ని తిరిగి చేకూర్చటంలోను అవి అంత గుణంగలవిగా వుంటవి.

సాధన ఔషధాలయంయొక్క బ్రాంచీలు ప్రతి పట్టణంలోను, పెద్ద గ్రామంలోను వున్నవి. కొన్ని విదేశాలలోకూడా వున్నవి. రోగులకు ఉచితముగా చికిత్సచేయటానికిగాను, ప్రతిబ్రాంచిలో బాగుగా చదువుకున్న అనుభవముగల వైద్యులున్నారు. వ్యాధినిగురించి విపులంగా హెడ్డాఫీసునకు వ్రాసుకుంటే డాక్టరు ఘోషుగారే స్వయంగా ఔషధాన్ని నిర్ణయిస్తారు. ఔషధాలు వి. పి. పి. ద్వారా గూడ పంపబడును.

శారిబాదసార్స రక్తశుద్ధికి. | సుక్రనంజీవన్ యౌవ్వనపటుత్వములకు. | అర్స-బతి మూలశంఖుకు. | మృత-సంజీవని ఔషధీకృతమైన బలవర్ధక ద్రాక్షరసము.

దేశానికి, దేశహితార్థానికి పాటుపడుచున్న గొప్ప దేశీయ సంస్థ.

సాధనఔషధాలయ-ఢాకా

ఇండియాలో అంతటను విదేశంలోను బ్రాంచీలు, ఏజన్సీలు వున్నవి.

మద్రాసు బ్రాంచి:—17-ఎ, బ్రాడ్వే. మైసూరు బ్రాంచి:—115, సంతపేట.

ఆంధ్ర, దత్తమండలములు వైజాంరాష్ట్రాలకు సోల్ ఏజంట్లు:

శ్రీనివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీ మార్టు, రేపల్లె, (గుంటూరు జిల్లా).

ఈ వారపు చిత్రాలు

తెలుగు:

సన్—"బాలనాగమ్మ"

అరవం:

పారగన్—"కుచేలర కుచేల"

ప్రభాత్—"శివకవి"

వెల్లింగ్టన్—"శివకవి"

సాగర్—"మంగమ్మ శపథం"

గ్రాన్—"మంగమ్మ శపథం"

సరస్వతి—"కన్నగి"

కినిమా సెంట్రల్—"సతి తుకన్య"

హిందీ:

గెయిటీ—"జవాని"

బ్రాడ్వే—"జిందగి"

స్టార్—"కిస్ మెట్"

పెలెట్ట—"నిర్దోష్"

ఇంగ్లీషు:

న్యూ ఎల్ఫిన్‌స్టన్—"Jacare"

మినర్వా—"Escape"

రాక్సీ—"Devil's Squadron"

న్యూగ్లోబ్—"Between us Girls"

వెస్టుఎండ్—"Geo Washington Slept Here"

కాసినో—"The Young Mr. Pitt"

నిర్దోష్

సేలంలో స్టుడియోవారు తయారు చేసిన "నిర్దోష్" అనే హిందీచిత్రం నేటి నుండి సెలెక్టులో ప్రదర్శింపబడును. పరతి తల్లి బాధల పడలేక ఇల్లు వదిలి పెట్టి పోయిన యువతి ధనికుడగు ఒక యువకుని చేత మోసగించబడుట వీరి ప్రేమానుబంధానికి అంతరాయముల ఏర్పడుట ఈ కథలోని విషయము. నలిని జయవంత్, సతీష్, కన్యాలాల్, గుజ్జార్, ముకేశ్ మొదలైనవారిందు పాల్గొన్నారు. వీరేంద్రదేశాయిచే డైరెక్టు చేయబడినది.

న్యూ ఎల్ఫిన్‌స్టన్

శని, ఆదివారాలలో Noll 3-15 మ్యూటనీ

ఆదివారం ఉదయం Noll 10 లకు ప్రదర్శనం

7-8-43 శనివారం నుంచి

ప్రతిరోజు రెండాటలు

సాయంత్రం Noll 6-15, 9-30 లకు

ఫ్రాంక్ బక్‌వారి

JACARE

అమెజాన్ అరణ్యంలోని దృశ్యాలను చిత్రరూపేణా ప్రదర్శించడంయిదే ప్రథమం.

ది 6-8-43 శుక్రవారం నుంచి

సెలెక్టులో

శని, ఆదివారాలలో 3 ఆటలు

యితరరోజులలో రెండాటలు

సాయింత్రం గం. 6-15 & 9-30 లకు

నలినీ జయవంత్

నూతన తార

నటించిన:

నేషనల్‌వారి

సంగీతమయప్రణయచిత్రము

నిర్దోష్

సహాయ నటబృందం:—ముఖేశ్, సతీశ్, కన్యాలాల్, శ్రీంకత, కాయమల్లి.

రాబోవు చిత్రము:—

నైగాల్, కుర్సీద్

నటించిన

రంజిత్ వారి అసమానభక్తిరసచిత్రం

భక్త సూర్‌దాస్

స్థానిక వార్తలు

రాకపోకలు

మదరాసు, ఆగస్టు 6:—

గవర్నరు సలహాదారు టి. అస్టిన్ గారు నిన్నరాత్రి ఉదకమండలమునకు, టెలిగ్రాఫుల డైరెక్టరు ఏ యస్. జేమ్సుగారు బెంగుళూరుకు ఫ్లైట్ జి. టి. బి. హార్వేగారు ఆకోనికి వెళ్లిరి.

డిటిన్యూ మార్పు

డిటిన్యూగానుండే ఉత్తర ఆర్కాడు జిల్లాబోర్డు మాజీ అధ్యక్షుడు శ్రీ ఏ. కుప్పస్వామి మొదల్యారుగారు అమరావతి జైలునుండి మదరాసు పెనిటెన్షియరీకి మార్చబడిరి. వారు ముక్కుజబ్బుకుగాను జనరలు ఆసుపత్రిలో నాలుగురోజులనుండి చికిత్స పొందుచున్నారు.

రాయలసీమ దినోత్సవం

మద్రాసు విద్యార్థి సంఘం వారు శ్రీ అల్లాపిచ్చైగారి అధ్యక్షతను నిన్న సాయంత్రం గోఖలేహాలులో రాయలసీమ దినోత్సవంజరిపి హుండీ వసూళ్లు జరిపారు. రాయలసీమ వాసులకు అంతా విరివిగ విరాళాలు ఇవ్వాలనీ దేశనాయకులను వదలిపెట్టాలనీ తీర్మానించారు.

మోటారుబండిక్రిందపడినవాని మరణం

పూనమల్లివద్ద మాంగాడు గ్రామస్థుడగు 10 యేండ్ల ఆదిద్రావిడమనిషికి పూనమల్లి హైరోడులో ఒక మోటారుబండిక్రింద పడిన కారణమున గాయాలు కలిగెను. ఆతడు జనరలు ఆసుపత్రిలో చేర్చబడ్డ కొంతసేపటికి మరణించెను. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మదరాసు కార్పొరేషను యునైటెడ్ లేబరు యూనియను

కడచిన ఆదివారము జరిగిన పై యూనియను కార్యవర్గ సమావేశములో శ్రీ బి. రామమంత్రిరావుగారు ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడిరి. కార్యవర్గానికి కార్మికులనుండి ప్రతినిధులు ఎన్నుకోబడిరి. ఆడిటరుగా బి. రాజన్నగారు నియమింపబడిరి. కార్యాలయము ఖర్చులకు నెలకు నూరు రూపాయల వరకు వ్యయమొనర్ప తీర్మానింపబడెను. యూనియను కార్మికుల ఇబ్బందులను పరిరక్షించు మెమోరాండమును సర్ విజయరాఘవాచారి గవర్నరుగారికి అందజేసి నందుకు కృతజ్ఞత తెలుపుచు ఒక తీర్మానము గావింపబడెను.

ఫోర్టుసెంటుజార్జి గెజెటు

(3—8—43)

హోము శాఖ

షేక్ మహబూబు హుసేనుగారు గూడూరులో గౌరవపెంచి మేజస్ట్రేటుగా నియమింపబడిరి.

రెవిన్యూ శాఖ

శ్రీ ఐ. వి. రేవుగిరిరావుగారు భీమవరం రెవిన్యూ డివిజనలు ఆఫీసరు జెజవాడలో కండోలో ఆహారపదార్థముల కొనుగోలు ఆఫీసరుగా నియమింపబడిరి.

శ్రీ పి. ఎతిరాజులుగారు పశ్చిమగోదావరి స్పెషలు డ్యూటీనుండి జనరలు డ్యూటీకి మార్చబడిరి.

హైకోర్టు

శ్రీ బి. సి. శంకరనారాయణగారు తాత్కాలికముగా రిజిస్ట్రారుగాను, శ్రీ కే. యస్. గణపతి మాస్టరుగాను, శ్రీ యస్. శ్రీనివాసయ్యరు డిప్యూటీ రిజిస్ట్రారుగను నియమింపబడిరి.

విద్యాశాఖ

శ్రీ ఏ. వి. త్యాగరాజన్‌గారు తాత్కాలిక జిల్లా విద్యాధికారి తంజావూరునుండి కడపకు మార్చబడిరి.

శ్రీ వి. రామచంద్రరావుగారు తాత్కాలికజిల్లా విద్యాధికారి కడపనుండి తూర్పుగోదావరికి, శ్రీ ఏ. పద్మనాభరెడ్డిగారు తూర్పుగోదావరినుండి కర్నూలుకు, యస్ మహమ్మదు అన్వరు సాహెబుగారు కర్నూలునుండి చిత్తూరుకు మార్చబడిరి.

స్థానిక పరిపాలనాశాఖ

శ్రీ సి. సత్యనారాయణరావు, నాగులబిమ్మిడి, జనాబ్ షేక్ జమీన్ సాహెబుగార్లు విశాఖపట్నము పురపాలక సంఘ సభ్యులుగా ఎన్నుకోబడిరి.

RANIPEN

RANIPEN

KALES SALES ASSOCIATION

FORT

హిందూధర్మశాస్త్రముపై చర్చ

(2 వ పేజి తరువాయి)

కొనుట ఇండియాప్రభుత్వమువారికి కీర్తిప్రదము కాదు. ఒకవేళ కాన్యనిర్యాతకవర్గమువారే ప్రభుత్వవైఖరిని మార్చియుండి సదరు కార్యనిర్యాహకవర్గసభ్యుల ప్రకటనలకు సభవారు తగినంత ప్రాముఖ్యమిచ్చనో, తప్పు వారిదికాదు. ప్రభుత్వంవారిదే ఈ పని సాగింపవలెను ఉద్దేశ్యము ప్రభుత్వమువారికున్నయెడల రాబోవు భారతశాసనసభలో వారు వీలునామూర్వాయకుడా చనిపోయిన హిందువుల వారసత్వపు బిల్లును ప్రతిపాదింపవలెను. క్రోడీకరింపబడిన హిందూధర్మశాస్త్రమునందలి వివరములన్నియు తమకు తెలియకపోవుటచే దానివల్ల కలుగు లాభనష్టములను తెలిసికొనలేకపోయెనని బిల్లును విమర్శించినవారు ఆక్షేపించి యుండిరి. ఈ ఆక్షేపణను తొలగించుటయే ఈ తీర్మానముయొక్క ఉద్దేశ్యము. తీర్మానము నంగీకరింప ప్రభుత్వమువారు వెనుకాడుచో వీలునామా వ్రాయకుండ చనిపోయినవారి వారసత్వపుబిల్లును ప్రకటించిన వారికి బలము చేకూర్చినవారగుదురు.

మెహతా ప్రత్యుత్తరము

మెహతాగారు చర్చను పరిసమాప్తము చేయుచు యింత ముఖ్యవిషయము చర్చింపబడుచున్న సమయమున లా మెంబరు సభకేవచ్చుటకు ఆక్షేపించెను. ప్రభుత్వ పైఖరూరినందుకు ఆశ్చర్యము వెలిబుచ్చెను.

వోట్లు గైకొన్నప్పుడు ప్రతికూలముగా నివ్వరు లేకపోవుటచే తీర్మానమామోదింపబడెను.

గయానా, ట్రినిడాడ్లలో ఇండియా ఏజంటు

భారతీయుల క్షేమమును కనిపెట్టి యుండుటకు బ్రిటిషుగయానా, ట్రినిడాడ్లలో భారతప్రభుత్వ ఏజంటును నియమింపవలెనని బ్రిటిషుప్రభుత్వమును కోరవలెను. ఆ ప్రభుత్వంవారికి సలహానిచ్చు తీర్మానమును సభవారామోదించిరి.

పి. ఎస్. పరూగారి తీర్మానము: పతిపాదించుచు ఈ రెండు కాలనీలలో నివాసమేర్పరచుకొన్న భారతీయుల చరిత్ర వివరించి, బ్రిటిషు గయానాలో ఒకలక్షకంటె యెక్కువమంది భారతీయులుండిరనియు, వీరిలో 50 వేలమంది చెరుకుతోటలలో పనిచేయుచుండిరనియు చెప్పెను. ట్రినిడాడులో 3,6,000 మంది భారతీయులున్నారు. కార్మికులకు కట్టుబట్టలగు సంస్థలేదు. ట్రినిడాడు నందలి విద్యాలయములు క్రైస్తవులచే నిర్వహింపబడుచుండుటచే వానివలన భారతీయులు పూర్తిగా ప్రయోజనము పొందజాలకున్నారు అని పరూగారు చెప్పిరి

ఈ రెండుకాలనీలలో భారతీయుల మతసంబంధమైన యిబ్బందులను లాలా రామశరణదాసుగారు వివరించిరి. వివాహములు చేసికొను విషయమునను, శవదహన, ఖననవిషయమునను కలుగుచున్న యిబ్బందులను ఆయన తెలిపెను.

పాద్దాగారు తీర్మానమును సమర్థించుచు ఈ రెండు కాలనీలయందలి స్థితిగతులు దక్షిణఆఫ్రికావంటి దేశములందలి స్థితిగతులకన్న మెరుగుగానున్నను ఏజంటు అవసరమని చెప్పెను.

ప్రభుత్వసభ్యుని ప్రత్యుత్తరము

ఖండాంతర భారతీయశాఖ కార్యదర్శి బాజ్ మెనుగారు తీర్మానముపై మాట్లాడుచు వెస్టిండీసు స్థితిగతులను విచారించుట కేర్పరుపబడిన రాయల్ కమిషనువారికి పైన్‌గారు సమర్పించిన విజ్ఞాపనమును గూర్చి ప్రస్తావించి, వెస్టిండీసు భారతీయుల అభిప్రాయమును ఏజంటు, నియామకము విషయమై ఇండియా ప్రభుత్వాభిప్రాయమును పైసన్‌గా రిదిమాకే తెలియజేసెదనని చెప్పెను. 'పైసన్ పైఖరి ప్రభుత్వమువారు సంపూర్ణముగా నామోదించుచున్నారు. 1941 సంలోనే ఈ విషయమును బ్రిటిషు ప్రభుత్వమువారికి తెలియజేసితిమి. కనుక ఈ తీర్మానమును ప్రభుత్వమువారు సంపూర్ణముగా నామోదించుచున్నారు. ఇందు విషయమై సభలో జరిగిన చర్చను, భారతీయుల ఆదుర్దాను తిరిగి బ్రిటిషు ప్రభుత్వమువారికి తెలియజేసెదను' అని బాజ్ పెన్‌గారు చెప్పిరి.

పండిత కుంజ్రూ

తీర్మానముపై పండిత కుంజ్రూగారిట్లు చెప్పిరి:—

ట్రినిడాడ్, గయానాల ఏజంటు విషయమై మేము ప్రస్తావించినప్పుడెల్ల యిటి ప్రత్యుత్తరములే యొసంగబడుచుండెను. కాని జరిగిన పనిమాత్రము శూన్యము. ఈ కాలనీలయందలి భారతీయులు రాజకీయ విషయములలో అనాథప్రాయులుగా నున్నారు. ఇండియాప్రభుత్వ ఏజంటున్నగాని, ఆ రెండు కాలనీలలో భారతీయులస్థితి బాగుపడదు. ఈ సభాకార్యక్రమమును సంకీర్ణమంత్రికి తెలియజేయుటతో సంతృప్తి నొందక వెంటనే నిర్ణయము చేయవలసిన ఆవశ్యకతను స్పష్టము చేయవలసి యున్నది.

కాంగ్రెసువాదుల సభ జరుగరాదు

శ్రీ ఏ. కాశేశ్వరరావుగారి అభిప్రాయాలు

జెజవాడ, ఆగస్టు 5:—

మాజీ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఏ. కాశేశ్వరరావుగారు యీ క్రింది ప్రకటన గావిస్తున్నారు:—

శాసనోల్లంఘనం విషయమై ఆగస్టు 8 తేదీ తీర్మానమును రద్దుచేసే అధికారము మహాత్మాగాంధిగారికిని, కాంగ్రెసు వర్కింగుకమిటీకిని మాత్రమే కలదనియు ఆ విషయమై కాంగ్రెసువాదులలో భేదాభిప్రాయాలు లేదనియు శ్రీ వర్మగారు కూడా తన అభిప్రాయంతో ఏకీభవించారనా మిత్రుడు డా॥ సుబ్బరాయన్‌గారు పత్రికలలో ప్రకటనచేసియున్నారు. అట్లుండగా జెయిలు వెలుపలనుండే కాంగ్రెసువాదులు సమావేశమై ఆ విషయమును చర్చించి అభిప్రాయాలు చెందవలసి యుండెనని అట్టి సమావేశముకల్ల ప్రయోజనము యుండగలదా యని యు ప్రశ్నించుచున్నాను. మహాత్మాగాంధీ వ్రాయికి వ్రాసినలేఖలలో నాగ్రహ్యమును ఘంటాపథముగా ఖండించియే యున్నారు. నిజమైన కాంగ్రెసువాదులు వారి ఆజ్ఞను పరిగా అనుసరించగలరు. ప్రజలెల్లరకోర్కెలనుసరించి ప్రభుత్వము గాంధిగారిని వదలియుండినవారు దేశపరిస్థితులను బాగా పరిశీలించి మాచి దేశశ్రేయానికి అనుగుణ్యమైన సర్వతీసుకొనియుందురు. గాంధీజీని వదలకుండడమే గాక వారి లేఖలలో అభిప్రాయాలను వాడా ప్రభుత్వము ప్రజలకు తెలియజేయనన్నది. గాంధీజీని కలిసికొని వారి అభిప్రాయాలు తెలిసికోటానికి ఇంగ్లాండులోగాని ఇండియాలోగాని ఎవరికీ కూడా అనుమతి యివ్వకున్నారు. గాంధీజీ విడుదలకై ఆందోళన చేయవలసినది కాంగ్రెసువాదులుకాదు. కాంగ్రెసుకు నెందరివారు చేయవలసినపని. ప్రపంచములో విశేషముగా ఆందోళన జరిగియున్నప్పటికి గాంధీగారిని ప్రభుత్వం వదలలేదు. అట్టిది జెయిళ్లబయటనుండే కాంగ్రెసువాదులు సమావేశమగుట ఏమీ ప్రయోజనము యుండదని నా యభిప్రాయం.

కాయధాన్యాలకు మాత్రం రేషనింగు

వెస్టుమినిస్టరు, ఆగస్టు 5:—

నేడు కామన్సుసభలో భారతదేశమందు ధరల కంట్రోలును గూర్చియు రేషనింగు గూర్చియు చర్చ జరిగెను. ఒక సభ్యుడు ప్రశ్నకు జవాబుగా ఇండియా కార్యదర్శియగు అమెరీగారిట్లు చెప్పిరి:—

బొంబాయి నగరంలో కాయధాన్యములకు మాత్రం రేషనింగు అమలుపరచబడెను అదే విధంగా మిగతనగరములలో కూడా రేషనింగు పద్ధతి యేర్పాటు చేయబడుచున్నది. ఈ కాయధాన్యములకాకుండా యితర ఆహారవస్తువులకు రేషనింగును అమలుపరచే ఉద్దేశంలేదు.

ఇండియా గవర్నమెంటువారికి ఆహారశాఖ వ్యవహారనిర్వహణంలోనుంచి ఆంధ్రదేశంగల ఒక ఆడ్వయిజరు (సలహాదారు) కలడు.

గోధుమలవిషయంలో ధరను కంట్రోలు చేయుటకు కొన్ని ఉత్తరువులు అమలుపరచబడెను. కాని ఆకట్టుదిట్టములన్నియు తిరిగి తీసివేయబడెను. అటువంటిభోజనధాన్యముల విషయములో కంట్రోలు వహించుటకు కొన్ని ప్రత్యక్షప్రతిబంధకములు కలవు.

నూలుపరిశ్రమల ఉత్పత్తివిషయములో ఒకవిధమైన కంట్రోలుపద్ధతి అవలంబించబడెను. అందువల్ల బట్టధర చాలావరకు తగ్గియున్నది. పాలు, గ్రైనుజనానికి బట్టసప్లయి ఎక్కువగా కాగలదు.

హుసేన్ ఇమామ్‌గారు బ్రిటిషుప్రభుత్వవైఖరిని విమర్శించి బ్రిటిషు ప్రభుత్వమువారేమియు చేయ దలపనస్వతంత్రతీర్మానమును అంగీకరించుటవల్ల ప్రయోజనమేమి? యడిగెను.

సర్పూగారు మాట్లాడుచు, ఆ కాలనీలయందలి భారతీయుల క్షేమము విషయమై బ్రిటిషు ప్రభుత్వమునకు శ్రద్ధ లేకపోవుటచే, వారెట్టిచర్యకైనా పనికి పోయిరని చెప్పిరి.

తీర్మానము మేకగ్రీవముగా నామోదింపబడెను. సభ రేపటివరకు వాయిదాపడెను.

ఆహారమునకై పశువధ

పశువధ విషయమై వ్రాత పూర్వకముగ ప్రశ్నత్రయ మొసంగుచు భారతి సర్వసేనాధిపతి ఈక్రిందివిషయములు తెలిపెను:—

1942-43 వ సంలో భారతదేశమునందు యుద్ధ శైదీలకును అమెరికను, బ్రిటిషు, చైన సేనలకును 62 వేల పశువులు వధింపబడెను. 1938-39 సంలో 1,76,894 మణుగుల గొడ్డుమాంసం వినియోగమయ్యెను. అప్పుడు గొడ్డుమాంసం ఖరీదు మణుగుకు రూ 7-4-8 గా నుండెను.

రష్యాతో సంప్రతించకుండ వ్యవహరించలేదు

ఇటలీ విషయమై ఈడెను ప్రకటన

లండను, ఆగస్టు 5:—

"ఇటలీలో ఏర్పడిన రాజకీయ పరిస్థితులను గురించి రష్యాతో సాకల్యముగా చర్చించియే నిర్ణయములకు వచ్చుచున్నాము" అని బ్రిటిషు విదేశాంగమంత్రి ఈడెనుగారు పార్లమెంటులో ఒక ప్రశ్నకు బదులు నెప్పిరి.

ప్రభువులసభలో ప్రస్తావన

పార్లమెంటు ప్రభువులసభలో యుద్ధస్థితినిగురించి జరిగిన చర్చకు ప్రత్యుత్తరంగా ప్రభుత్వసభ్యులగు క్రాన్‌బోర్న్ ప్రభువుగారును ఇదేరీతిగా వ్రాశ్చిరి. వారు చెప్పినదేమనగా: "ఇటలీ బేషరతుగ లొంగిపోవలెనని అడుగు విషయమున రష్యాప్రభుత్వము తన సంపూర్ణామోదము తెలియబరచెను. కాసాబ్లాంకాలో చర్చిలు రూజ్వెల్టుగార్లు చేసికొన్న నిర్ణయములను రష్యాప్రధాని స్టాలిను వెంటనే ఎరుగజేసితిమి. సిసిలీపై బ్రిటిషు అమెరికనుసేనలు దండెత్తునని స్టాలినుకు అప్పటినుండి తెలుసు. సిసిలీలో యుద్ధమేయేర్పడగా కొనసాగించుటకు వ్యూహరచనాది వివరములు, యుద్ధముచేయు సైనికాధికారులలోనే ఉండవలసిన రహస్యములు కనుక స్టాలినుకు తెలుపలేదు. రష్యాలో ఓరెలను పట్టుకొనుటకు మ్యాప్ సేనలు ఎట్టియుద్ధతంత్రము నవలంబించునో ఎరిగించవలెనని బ్రిటిషు ప్రభుత్వము స్టాలినుగారిని అడుగలేదు అట్టి వివరములడుగరు. చెప్పరు. అట్టి వివరములను మినహాయించి, ఇటలీతో బ్రిటను అమెరికాలు వ్యవహరించుటకు సంబంధించిన ముఖ్యాంశములన్నిటిని రష్యా ప్రభుత్వమునకు తెలియజేయుచున్నాము. బ్రిటిషు విదేశాంగమంత్రి ఈడెనుగారు బ్రిటనులోని సోవియటు రాయబారి ద్వారా రష్యాకు విషయములను విశదీకరించుచున్నారు. ఇటలీ బేషరతుగా లొంగవలెననుటయే మిత్రమండలి నిష్కర్ష"

ఇటలీపై యుద్ధతీవ్రత తగ్గినకారణం

ఇటలీకి సంధిషరతులు పెట్టి నప్పుడు ఇటాలియనులతో జరుపుయుద్ధపు వడి తగ్గుటకు కారణమేమ: ఒక సభ్యుడడుగగా క్రాన్‌బోర్న్ ప్రభువు ఇట్లు జవాబు చెప్పెను:— "సంధిషరతులు కొరకు బేరములాడుచు, ఇటలీసమాధానము కొరకు వేచియుంటిమని అనుకొనుట పొరపాటు. యుద్ధపువడి తగ్గుటకు కారణము అది కాదు. సరి - ఆ సమయమున ఇటలీ వాతావరణము చెడిపోవుటవల్ల విమానదాడులు సాగింపజాలకపోతిమి. సిసిలీకి త్రోత్తనేవలను పంపుచుండుటవల్ల అవి చేరువరకు యుద్ధము కొంచెము మాటు మణిగియుండెను. అంతేకాని ఇటలీ సమాధానము చెప్పువరకు యుద్ధము చాలించుట మంచిదని అనుకొనలేదు. అట్లు చాలించుట హానికరమని తెలియకపోలేదు."

జీవితం - కవిత్వం

శ్రీరంగం నారాయణబాబు ప్రసంగం

మదరాసు, ఆగస్టు 5:—

ఆంధ్ర విజ్ఞానసమితి యాజమాన్యమున నిన్న సాయంత్రం శ్రీ శ్రీరంగంనారాయణబాబుగారు నవ్యకవిత్వ లక్షణాలనుగూర్చి ఉపన్యసించిరి. శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు అధ్యక్షత వహించిరి. ఉపన్యాసకులను సభ్యులకు పరిచయపరచునూ అధ్యక్షులు పౌరాణిక యుగసాహిత్యానికి ఆధునిక యుగసాహిత్యానికి భేదాలున్నాయనియు చింతాశక్తి సంకల్పశక్తి భావనాశక్తి మూడింటిని సమన్వయించి ఉత్తమమైన భావాలు దెలుపగలడే మహాకవియనియు అట్టి సామర్థ్యం శ్రీ నారాయణబాబుగారికి కలదనియు నుడివిరి.

శ్రీరంగంనారాయణబాబుగారు మాట్లాడుతూ నవ్య కవిత్వం పోకడలను యిట్లు వివరించిరి. తక్కువ పదాలలో ఎక్కువ స్ఫురణ తేవాలి. కవిత్వంఎన్నటికీ జీవితానికి భిన్నసృష్టి కాదు సహజంగా కలిగే వాంఛలు ఆశయాలు ఉన్నట్లు ఉండేరీతి వర్ణించుట నవ్యసాహితి ముఖ్యలక్ష్యము. మానవానుభవం ఏదాటుందో దానికి కవిత్వానికి పనికి వస్తుంది జీవితానికి సన్నిహితమైన భావమే ఉపయోగించాలి దాని భిన్నమైనది యుండరాదు. మనం సామాన్యం మాట్లాడే భాషనే కవిత్వం లో నాడితే అట్టిది సహజమైన కవిత్వం గా నుండగలదు ఏది మానవజాతికి మహోత్కృష్టమైన ఆదర్శాన్ని చూపిస్తుందో ఏదిసౌఖ్యం కలిగిస్తుందో అదియే ఉత్తమకవిత్వం క్రమాభివృద్ధి పొందుచున్నదే కవిత్వం రాణించును. ప్రాపంచిక కష్టాలను విస్మరించి వ్రాయు కవిత్వంవల్ల ప్రయోజనంలేదు. ప్రకృతి సహజపరిస్థితులు యథారీతిని వర్ణించుట నవ్యకవుల ఆశయం. వారు పదాల పుష్టికూడా చేయాలి పూర్వకవులకంటా వదిలి కొత్తమార్గాలను అనుసరిస్తున్న యీ నవ్యకవుల ప్రయత్నాలు సఫలీకృతం కావాలనిరి.

కల్ప ఔషధాలు యెప్పుడు తప్పిపోవు

అతిమూత్రం, కీళ్లవాతం, ఉబ్బసం, క్షయ, రక్తపుపోటు, అగ్నిమాంద్యం, తదితర అన్నిరకాల స్త్రీలవ్యాధులకు, దీర్ఘవ్యాధులకు, తప్పక గుణమిచ్చును.

ధాతుపుష్టికి స్వయముగా చికిత్సచేయవలసి యున్నది. గుణం కనిపించకపోతే సొమ్ము వాపసుచేస్తాము. నేరుగా సంప్రతించవచ్చును. లేక వ్రాసుకొనవచ్చును.

కల్ప పండిత ఇ. శ్రీనివాసాచారి,

నాగేశ్వరరావురోడ్డు, త్యాగరాయనగర్, మద్రాసు.

వసంతకుసుమాకరము

మధుమేహము, అతిమూత్రము (Diabetes) శ్వేతధాతు (Albuminum) నష్టము, రాచకురుపులు, పక్రనష్టము, రాచకురుపులు, పక్రనష్టము, స్త్రీలకుసుమవ్యాధులకు ప్రసిద్ధికెక్కిన ఔషధము: నెలకు సరిపడు 60 మాత్రలు రూ. 10-0-0. (No. 1)

చరకాశ్రమము, 5, అగ్రహారం, గుంటూరు.



Local Agents:—
THE GENERAL ELECTRIC Co. (INDIA) LTD.
MAGNET HOUSE, Mount Road, Madras.
& at Bangalore Coimbatore & Hyderabad.

654

స్టార్టు చేయుటకు & లైటుకు

ఉచిత సలహా:—

పండిత ఇ. ఎస్. గోవన్

నాడీపరీక్ష నిపుణులు

ఎల్లవిధములైన దీర్ఘవ్యాధులకు చికిత్స చేయుదురు.

విజయనగరములో 2 రోజులు: ఆగస్టు 8, 9 తేదీలలో

మునిసిపల్ రాధారి బంగాళాయందు.

విశాఖపట్టణములో 1 రోజు: ఆగస్టు 10 తేదీన

టర్నర్స్ సత్రములో.

అనకాపల్లిలో 2 రోజులు: ఆగస్టు 11, 12 తేదీలలో

లోకల్‌ఫండ్ రెస్టు హౌస్‌లో.

టమిల్‌నాడు ఆయుర్వేదిక్ ఫార్మసీ లిమిటెడ్,

ఎగ్మూరు, — మదరాసు.

NEW GLOBE న్యూ గ్లోబ్

6—8—43 శుక్రవారం నుంచి 9—8—43 బుధవారం వరకు.

ఆదివారంవరకు రోజూ 3 ఆటలు. బుధవారం మధ్యాహ్నం గం. 3-30, 6-30 లకు 2 ఆటలు.

DIANA BARRY MORE - ROBERT CUMMINGS

నటించిన

"BETWEEN US GIRLS"

మరియు కొత్త యుద్ధవార్తలు!

క్రెస్ సర్కిల్‌ను రూ. 1-2-0 క్లాసులో మీకిటును బుకుచేసుకొనుడు. ప్రేమికులు తమ టిక్కెట్లమీది నెంబర్ల వారీగా కూర్చొనవలసినదిగా ప్రార్థన.

రాక్సీ **ROXY** 6-8-43 శుక్రవారంనుంచి 9-8-43 సోమవారం వరకు.

ఆదివారంవరకు మధ్యాహ్నం గం. 3-30, 6-30, 9-30 లకు మూడాటలు.

RICHARD DIX - KAREN MORLEY - LLOYD NOLAN నటించిన

"DEVIL'S SQUADRON"



MANUFACTURERS, STOCKISTS, DEALERS, Etc.

In Chemicals, Dyes, Perfumery, & Essential oils, Manures, Sulphur, Medicines, etc., etc. should write their enquiries for sales and purchases to:—

R. S. KOTHARY & CO.,

7, Karbala Mohammad Street,

CALCUTTA.

Post Box No. 630. :: Tele: 'OVERMATCH'

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.